


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 24 ఆగష్టు 2025 పేజీలు 8


# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి
- ప్రశాంతంగా,శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి, నిర్వాహకులు,సహకరించాలి
- మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి
- మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు
- ఎస్.పి డి.జానకి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** శాంతియుత, ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. వినాయక చతుర్థి, గణేష్ నిమజ్జనం,మిలాద్-ఉన్-నబీ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని(కలెక్టరేట్) కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపునపూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్ర నిర్వహించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు.ఈ నెల 27 న వినాయక చతుర్థి,సెప్టెంబర్ 5 న నిమజ్జన వేడుకలు,నెలవంక ను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6 వ తేదీన నిర్వహించే మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్.డి.ఓ,డి.ఎస్.పి లతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ సిబ్బంది పంచాయతీ లు,నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు..ఆర్%డ%బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాలు రవాణా కొరకు నిమజ్జన ప్రాంతాలకు వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు.ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్‌లు మూసివేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ,మున్సిపల్ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సంఘటనలు జరిగితే ముందు జాగ్రత్యగా అగ్నిమాపక వాహనం తో సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్.పి. డి.జానకి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్ https://policeportal.tspolice.gov.in/index.htmలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మండపాల వద్ద నిర్వాహకులు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం .సి.పి ని అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్దులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. . ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు . కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి మట్టి విగ్రహాల వాడకంపై రూపొందించిన గోడ ప్రతిని కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,అదనపు ఎస్.పి.రత్నం,డి.పి.ఓ.పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్,డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి వి హెచ్.పి అధ్యక్షులు మధ్య యాదిరెడ్డి,ఏం. ఐ.ఎం.అధ్యక్షులు ఎం. ఏ. హాది, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేను పార్టీ మారలేదు

# బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా

## - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**జోగులాంబగద్వాల్ మేజర్‌న్యూస్:** తెలంగాణలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు సంబంధించి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి స్పందించారు. “నేను పార్టీ మారలేదని స్పష్టంగా చెబుతున్నాను. నియోజకవర్గం అభివృద్ధి పనుల కోసం మాత్రమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశానని అంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని నేను ఇప్పటికీ బిఆర్ఎస్ (%దీ=వా%) పార్టీలోనే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో గద్వాల రాజకీయాల్లో కొత్త చర్చలు మొదలయ్యాయి. స్థానికంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం సహజమని ఆయన తెలిపారు. తాను బిఆర్ఎస్ పార్టీ పట్ల నిబద్ధతతోనే ఉన్నానని, పార్టీని వదిలి వేళ్లలేదని అన్నారు. నాకు స్పీకర్ ప్రసాద్ కుమార్ పంపిన నోటీసులు అందాయి, వాటిపై న్యాయ నిపుణులతో సంప్రదించి వివరణ ఇస్తానన్నారు. అయితే, మరోవైపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ కార్యాలయం తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ నోటీసుల తర్వాత అసెంబ్లీ పరిణామాలు ఏవిధంగా మలుపు తిరుగుతాయో చూడాలి.

# పేదల సొంతింటికల ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమైంది

- యూరియా కొరత కేంద్రానిదే బాధ్యత
- అతి త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గెలుపుకు కృషి
- వెలుగొండ గ్రామం పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** గతంలో ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలు కాస్త గూడు కట్టుకున్నారని మరోసారి ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతనే పేదల సొంతింటి కల సాధ్యమైందని రాబోయే రోజుల్లో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని వెలుగొండ గ్రామంలో శనివారం పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం నిర్వహించి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే వెలుగొండ గ్రామానికి 8 కోట్ల 60 లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తుండడంతో కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని అక్కసుతో అటు బి ఆర్ ఎస్ పార్టీ బిజెపి పార్టీలు కాంగ్రెస్ను అభాసుపాలు చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా లో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని త్వరలోనే యూరియా కొరతను అధిగమిస్తామని పేర్కొన్నారు అదేవిధంగా అతి త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గ్రామస్తులు గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచులు ఉంటేనే అభివృద్ధి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు ఆ దిశగా ప్రతి గ్రామాలలోని ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు అమృత్ రెడ్డి మాజీ సర్పంచ్ దేవరకొండ రామచందర్ వెంకటస్వామి నగేష్ మోహన్ రెడ్డి మల్లేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని తుర్కలపల్లి పంచాయతీలోని బొమ్మలగుడిసెలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు లబ్దిదారులకు మంజూరైన రేషన్ కార్డులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు ధశరథం, కట్ట సహాదేవ్, చిత్తారి సాయిలు, కావలి ఈదమయ్య, కారింగ్ కృష్ణయ్య, పెద్దాపురం జగన్, చిత్తారి పరందాములు, శ్రీశైలం, పర్వతం రాములు, చిత్తారి ఆంజనేయులు, కొండపల్లి బంగారి, చిత్తారి వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మెరిసిన మొగల్ మడ్కా విద్యార్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ మొగల్ మడ్కా విద్యార్థులు రన్నింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్ 16 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో వైశాలి మొదటి స్థానం, అండర్ 14 విభాగంలో ట్రయాథలాన్ బి విభాగంలో కోమలి మొదటి స్థానం, ట్రైయాతలాన్ సి విభాగంలో శివాని ద్వితీయ స్థానంలో నిలిచారు .. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో కృష్ణా రెడ్డి గెలుపొందిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ బీరప్ప ను అభినందిస్తూ... క్రీడలు ఆరోగ్యానికి దోహదపడతాయని , విద్యార్థులు ప్రతి రోజూ క్రీడలలో పాల్గొనాలని, చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని తెలిపారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థులు ఈనెల 30,31 తేదీలలో పాలమూరు యూనివర్సిటీ లో జరగబోయే 11 వ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని పీడీ బీరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నవశ్రీ, శశిధర్, ప్రకాష్, అంజిలయ్య, భాగ్యమ్మ, వెంకట్ నాయక్, వేణుగోపాల్, అబ్దుల్ హై, షఫాత్ పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి..రిమాండ్ కు తరలింపు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వ్యక్తి కుటుంబంపై దాడి చేసిన నేపథ్యంలో వ్యక్తిని రిమాండ్ కు తరలించిన ఘటన కారుకొండలో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారకొండ గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కావలి రమేష్ అనే వ్యక్తి దాడి చేయడంతో కృష్ణయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.కాగా శనివారం కావలి రమేష్ ని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ప్రభుత్వ భీమా రంగ వ్యతిరేక చర్యలను ఖండించాలి

### - సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పీ.సతీష్

**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వ భీమా రంగంలో విదేశీ విదేశీ పెట్టుబడులను 74 శాతం నుండి 100 శాతం పెంచుతూ ప్రభుత్వ బీమా రంగ మనుగడను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రజలంతా ఖండించాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పి.సతీష్ అన్నారు. ప్రభుత్వ బీమా రంగ సంస్థ ను రక్షించుకునేందుకు దేశంలోని 25 కోట్ల ఉద్యోగ, కార్మిక, కర్షకులతో కలిసి జులై 9న జరిగిన సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా చట్ట సవరణల వల్ల ప్రైవేట్ బీమా కంపెనీలకు ఊతమిచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ భీమారంగా ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరుల సమావే శంలో ఐ సి ఈ యు ( ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ )నాయకులు రవీందర్, మద్దిలేటి, రాజేశ్వర్, కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్

- వికలాంగుల, చేయూత
- పింఛన్దారుల మహా గర్జన జయప్రదం చేయండి
- కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి– ఎమ్మార్పీఎస్ చేయూత పెన్షన్ల దారుల , అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సింగిరెడ్డి ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సెప్టెంబరు 9న ఛలో పరేడ్ గ్రౌండ్ వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి. కొమ్ము చెన్న కేశవులు మాదిగ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయల వరకు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 2000 రూపాయల నుండి 4000 రూపాయల వరకు పెన్షన్లను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 9న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండులో జరగబోయే వికలాంగులు మరియు ఆసరా చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని కొమ్ము చెన్న కేశవులు మాదిగ విజ్ఞప్తి చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని పెద్దమందడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం వికలాంగుల హక్కుల పోరాట సమితి – విహెచ్పిఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బాజ శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు మరియు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ హైదరాబాదులో జరగబోయే మహాగర్జనకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఈదన్న, చిన్న నరసింహ, కృష్ణయ్య,రామోజీ, తిరుమలయ్య, స్వాతి, దానమ్మ ,ఒంటరి ,మహిళలు వితంతువులుతదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వమిచ్చిన జీవో 28కు నిరసనగా, సీపీఎస్ ఉద్యోగులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు కే బుచ్చన్న ఆధ్వర్యంలో మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలని శనివారం తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎస్ దోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుచ్చన్న మాట్లాడుతూ –జీవో 28 పత్రలను దహనం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకునే సువర్ణ అవకాశాన్ని కాలరాస్తూ కనీసం ఉద్యోగులతో గానీ ఉద్యోగ సంఘాలతో గాని చర్చించకుండా నిరంకుశ ధోరణితో ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్ట్ 23, 2014 న జివో 28 తీస్తూ మేము సి.పి.ఎస్. విధానంలోనే కొనసాగుతామని దాదాపు ప్రస్తుత రెండు లక్షల పై చిలుకు ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత లేకుండా నట్టేట ముంచింది అని తెలిపారు. పిఎఫ్ఆర్డిఏ (%ాఖీ=ణూ%) తో చేసుకున్న ఆ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్ట్ 23ను ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట చీకటి దినంగా భావించి శనివారం మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాలలోను ,ఆఫీస్ లలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున బ్లాక్ రిబ్బన్లతో డ్యూటీలకు అటెండ్ అయి జివో 28 ప్రతులను దహనం చేసి సి.పి.ఎస్. విధానం పై వ్యతిరేకతను తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల తహసిల్దార్ ఝాన్సీ రాణి, సీపీయస్ యూనియన్ జిల్లా ఉపాధ్యాక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, రెహమాన్, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, బజారన్న, ఆర్ ఐ ఖాళీముల్లా,పంచాయితీ సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షులు ఖజమీర్ , తపస్ బాధ్యులు క్రాంతి కుమార్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన మండల కేంద్రంలో శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బోధనాభ్యసన సామాగ్రి తో ఉపాధ్యాయులు పాఠాలను నేర్పడంతో విద్యార్థులకు పాఠ్యాంశంపై ఆసక్తి కలిగి అభ్యసనా ప్రక్రియ మెరుగుపడుతుందన్నారు. విద్యార్థులకు సులభంగా వినూత్నంగా పాఠాలు నేర్పడానికి బోధనాభ్యసన సామాగ్రి ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు త్రాగునీరు వంటగది తరగతి గదులు ప్రహరీ గోడ లాంటి అత్యంత ప్రాధాన్యత గల మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఎంఈఓ మురళీ మోహనా చారి ఎంపీడీవో బ్రహ్మచారి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల కలలు నెరవేరుతాయిబీ ఎమ్మెల్యే





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :**శ్రీ రంగాపురం మండల పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో గొల్లవాల గోవిందమ్మ భర్త కురుమయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కలలు నెరవేరాలంటే పేదరికం రాష్ట్రంలో కనబడకూడదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన అన్నారు. పల్లెలలో ఒక పూరి గుడిసె కూడా లేకుండా ప్రతి ఒక్క పేద రైతుకు ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. లబ్ధిదారు అయినటువంటి కురుమయ్యకు తెలుగు సాంప్రదాయంగా పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. లబ్ధిదారులు జీ కురుమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ రుణం తీర్చుకోలేనిదని నా సొంతింటి కల ఎమ్మెల్యే మెగా రెడ్డి హయాంలో రావడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలియజేశారు. తదనంతరం జానంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయినటువంటి ఉమర్ ఆరోగ్యకరంగా బాధపడుతున్న విషయం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకొని జానంపేట గ్రామానికి చేరుకొని కుమార్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ యార్డ్ చైర్మన గౌని ప్రమోదిని పరమేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, నేతలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌కు కింగ్ షోటోకాన్ విద్యార్థులు

### - ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ



**పాలమూరు మేజ ర్ న్యూస్:** హైదరాబాద్‌లోని బోడుప్పల్ లో నేడు (ఆదివారం) జరిగే నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీలో ఆయా విభాగాల్లో గుల్ ఫిషా, ఆయేషా, హఫ్సా, కే. తనీష్, నిఖిల్, అమాన్ అలీ, సూఫియాన్ అలీ, సాబేర్ పాష, జుల్ఫికర్, ఖాసిం, ఖీజ్ర, ఫైజాన్, బిలాల్, నబీల్, ఎండి. షరీఫ్, అమాన్ ఖాన్, హుమేరా, మారియలు పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. గతంలో పలు జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో కూడా అదే స్ఫూర్తితో రాణించాలని కోరారు.

## ఉన్నత పాఠశాలకు సాహిత్య పుస్తకాల బహుకరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** పాలమూరు యువకవుల వేదిక, పాలమూరు సాహితి మరియు ఫ్రెండ్స్ యువసేన ఆధ్వర్యంలో ధర్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల గ్రంథాలయానికి తెలంగాణలోని ప్రముఖ కవుల రచనలను పాలమూరు జిల్లా కవుల రచనలను వందకు పైగా పుస్తకాలను బహుకరించారు. అనంతరం గజల్ సాహిత్యంలో విశేషమైన సేవ చేస్తున్నందుకు ధర్మాపూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, కవి ఇరువింటి వెంకటేశ్వర శర్మ గారికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం వొచ్చినందున ఆత్మీయసన్మానం చేశారు. కార్యక్రమంలో ధర్మాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఇరువింటి వెంకటేశ్వర శర్మ,ఆర్ట్ టీచర్ చెన్నయ్య, పాలమూరు యువకవుల వేదిక అధ్యక్షుడు బోల యాదయ్య, ఫ్రెండ్స్ యువసేన సభ్యులు ఎం. విజయ్ కుమార్ గౌడ్, కె.తిరుపతయ్య యాదవ్, బి.శ్రీనివాసులు, వాకిటి దయాకర్, యాదవ చారి, కె. బాలు, నవీన్ కుమార్, సాయికుమార్, చింతకాయల గణేష్, వాకిటి రాజు, తుపాకుల విజయ్ కుమార్, బోల సాయితేజ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన జాలం సుగుణమ్మకు ఆసుపత్రి చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.25,000 చెక్కును మాజీ వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఎం.డి. ఆజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లె రాములు, ఎం.డి. అలాద్దీన్, పుట్ట లింగస్వామి, రాచూరి రాజు, పుట్ట రాములు, మనమోని శ్రీధర్, రాచూరి హుస్సేన్ పాల్గొన్నారు.

## సియం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** రామన్ పాడు గ్రామానికి చెందిన షాకీరాకు గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యానికి గురి కావడంతో మండలకాంగ్రెస్ నాయకుల సహకారంతో ఎమ్మెల్యే మధుసూదన్ దృష్టికి మండల నాయకులు తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి సీఎం సహాయ నిధి నుండి 24000/ చెక్కును మందులు చేశారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, మండల కో ఆర్డినేటర్ సుక్క మహేష్, గ్రామ ఇంచార్జ్‌లు మహదేవన్ గౌడ్, వడ్డె రాములు, శ్రీధర్ రెడ్డి, కురుమూర్తి రాయ లిఫ్ట్ చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి, హనుమాన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఖదీర్, దేవరకద్ర నియోజకవర్గ యూత్ ప్రధానకార్యదర్శి, రమేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రంగన్న, కుర్మన్నలి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల పీఎంచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన సేవలు అందించాలి %-% సూచనలు
- ఆసుపత్రి వార్డుల పరిశుభ్రత, ఔషధ నిల్వలు పరిశీలన
- తన బీపీని స్వయంగా ఆరోగ్య కేంద్రంలోనే చెక్ చేయించుకున్న కలెక్టర్





**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజల విశ్వాసం పెంచేందుకు వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. శనివారం ఆయన అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పునుంతల మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, ఔషధ నిల్వలు, వార్డుల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. తన బీపీని కూడా ఆరోగ్య కేంద్రంలోనే చెక్ చేయించుకున్న కలెక్టర్, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఓపి, ప్రసవాల వివరాలు, సాధారణ ప్రసవాల స్థితి, భవిష్యత్తులో అంటువ్యాధుల నియంత్రణ చర్యలపై అధికారులను ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన మందులు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. సమస్యలు తలెత్తితే వైద్య అధికారులను సంప్రదించాలని, వారు తక్షణమే పరిష్కారం చూపుతారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి, పిఆర్టియూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టియూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి అన్నారు. పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారిచంద్రశేఖర్‌కు శనివారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. అనంతరంసాయి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. జీవో నెంబర్ 28 ని వెంటనే రద్దు చేయాలని నూతన రాష్ట్ర ఏర్పాటు తర్వాత మనకు ఉన్న అవకాశాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకపోవడంతో సిపిఎస్ రద్దు అవకాశాన్ని కోల్పోవడం జరిగింది కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము జీవో 28 ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓ పి ఎస్ అమలు చేయాలని నేటి శనివారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరము జిల్లాలోని మండల కేంద్రాలలో తహసీల్దార్లకు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ అధికారికి సిపిఎస్ రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు మరియు జిల్లా పిఆర్టియూ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సురవరంకు మరణం లేదు.. ఆయనఆశయం సజీవం : రమేశ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సురవరం సుధాకర్ రెడ్డి మరణించిన ఆయన సమసమాజ ఆశయం, ఎర్రజెండా మరణం లేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోవనపర్తి అంబేద్కర్ చౌకులో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి సంతాపం తెలిపారు. మాట్లాడుతూ సమసమాజ ఆశయం కోసం పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన తండ్రి స్వాతంత్ర సమరయోధుడు సురవరం వెంకట్రామారెడ్డి, పెదనాన్న సురవరం ప్రతాపరెడ్డి పోరాటాలనుపునికిపుచ్చుకొని విద్యార్థి దశనుంచే ఉద్యమాలను నడిపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిపిఐ కీలకపాత్ర పోషించారు అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల అభ్యున్నతే కేంద్రంగా చట్టసభల్లో బయట ఉద్యమాలు నడిపారన్నారు. రెండుసార్లు ఎంపీగా, మూడుసార్లు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవులకే వన్నెతెచ్చారన్నారు.ఆశయాలకు అంకితం కావటమే నిజమైన నివాళి కాగలదు అన్నారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షులు కళావతమ్మ, కవి జనజ్వాల, రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, శ్రీదేవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుతుబు,ఎత్తం మహేష్, రమణ,తాపీ మేస్త్రీల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంధం నాగరాజు, గోపాల్పేట మండల కార్యదర్శి శాంతయ్య, పానుగల్ మండల కార్యదర్శి దంగు కురుమయ్య, ఏదుట్ల గ్రామ కార్యదర్శి కోటయ్య, బాలేమియా, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు.శనివారం ఆఖరి అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన ఉదయాన్నే కురుమూర్తి కొండకు చేరుకున్నారు.కొండ దిగువన స్వామి వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడి నుంచి నేరుగా కురుమూర్తి కొండ ప్రధాన మెట్లపై క్యూలైన్లలో బారులు తీరి స్వామివారి ప్రధానాలయంకు చేరుకుని భక్తులు గోవిందా .. గోవిందా కురుమూర్తి వాస గోవిందా అంటూ నామస్మరణతో కాంచన గుహ పులకరించింది. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పాదుకలను దర్శించుకుని పునీతులయ్యారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు దొంగలు బెడదతో ఆందోళన చెందుతున్నారు.దేవస్థాన అధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. మదనపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన భక్తుడు మాసన్న యాదవ్ కొండపై గల దిగువ మెట్లకు 100 ఫీట్ లలో రేకుల షెడ్డు నిర్మాణానికి ముందుకు రావడం పై దేవస్థానం అధికారులు దాతను శాలువతో సత్కరించారు.

## దళితుల సమస్యలపై పోరాటం
### - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లాలో దళితులు,దళిత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు విద్యార్థి, యువత ముందుకు రావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య పిలుపునిచ్చారు. శనివారం కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 4వరకు తేది వరకు దళిత వాడల్లో సర్వే చేయాలని, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం లోన్లు, పింఛన్ల సమస్యలు, కుల వివక్షత,అంటరానితనం అంశాల పట్ల దృష్టి పెట్టాలన్నారు. సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలపై మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలపై సర్వే చేపట్టేందుకు ఈనెల 30, 31 తేదీల్లో సంక్షేమ హాస్టల్ విద్యార్థుల యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, ఉపాధ్యక్షులు డి.వెంకట్రాముడు, టంకర రాములు, నాగరాజు, ప్రసాద్, మనోహర్, రవి, మొగులయ్య, కొండన్న, టోనీ, రామకృష్ణ పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి మరణం ఉద్యమాలకు తీరని లోటు
### - పాలమూరు అధ్యయన వేదిక

**పాలమూరు మేజర్ న్యూస్ :** స్నేహశీలత గల సురవరంసుధాకర్ రెడ్డి మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు అని, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. రాఘవా చారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ప్రకటన లో పేర్కొన్నారు. ఆయన సంభాషణ హాయిగా ఉండేదని,ఎదుటివారి అభిప్రాయాలను పరిగణ నలోకి తీసుకుని గౌరవంగా మాట్లాడేవారని తెలిపారు.కృష్ణానది నీటి వాటాపట్ల పాలమూరు అధ్యయన వేదిక అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, మహబూబ్‌నగర్‌జిల్లాకు జరిగిన నష్టాన్ని చర్చించేవారని గుర్తు చేశారు. మతోన్మాదశక్తుల విజృంభణ, నూతనవిద్యా విధానం, ప్రజాస్వామ్య విలువలకు కలిగే నష్టాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసే మహనీయుడు లేక పోవడం బాధాకరం అనిపేర్కొన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక సమ సమాజ నిర్మాణానికి కృషి చేయడం మాత్రమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని, పాలమూరు అధ్యయన వేదిక పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు.

## సిపిఎస్ రద్దుకై ఉపాధ్యాయుల నిరసన



**గుండుమాల్ మేజర్ న్యూస్:** సీపీఎస్ విధానం రద్దు కొరకు ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం గుండుమాల్ మండల తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తపస్ సంఘం నాయకులు మాట్లాడుతూ 2014 సంవత్సరం జీవో నెం 28 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పాలిట గొడ్డలి పెట్టు లాంటి సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చీకటి రోజుగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలను ధరించి పాఠశాల స్థాయిలో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పాలకులు ఎన్నికల సమయంలో వంద రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం గుండుమాల్ తహశీల్దార్ భాస్కర్ స్వామి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, సభ్యులు రాఘవేందర్ గౌడ్, బిచ్చయ్య, గౌడ్, రామకృష్ణ , నరేష్, శ్రీను, భారతి, నస్రీన్, సునీత పాల్గొన్నారు.

# చాకల్‌పల్లి నుండి ఏదుట్లకు రోడ్డు వేయించాలని తాసిల్దార్‌కి వినతి
### - పాదయాత్రతో బిజెపి నాయకులు నిరసన



**గోపాలపేట మేజర్‌న్యూస్:** చాకల్ పల్లి నుండి ఏదుట్లకు వెళ్లే ప్రధాన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతూ బిజెపి నాయకులు చాకల్ పల్లి నుండి ఏదుట్ల వరకు పాదయాత్ర చేసి అనంతరం తాసిల్దార్ పాండు నాయక్ వినతిపత్రాన్ని అందజేశారు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి మండల ఇన్చార్జి కదిరి మధు పాదయాత్రలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకల్ పల్లి నుండి ఏదుట్లకు వెళ్లే రహదారి గుంతల మయంగా ఉన్నదని వాహనదారులకు ఇబ్బందులు అవుతున్నాయని ఈ దారి నుంచి సుమారుగా 20 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తునారని తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ కు వెళ్లాలంటే ఏదుట్ల రేమద్దుల మాస్పల్లి సింగయ పల్లి చెన్నారం చీరకపల్లి ఏదుల పానగల్లు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు ను ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు స్థానికంగా ఉండే రెండు గ్రామాల రైతులకు వ్యవసాయతల కూలీలకు కాలినడకన వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందులుగా ఉన్నాయని వివరించారు గత ప్రభుత్వాలు ఈ రోడ్డును వేయిస్తామని హామీలు ఇచ్చి కాలయాపన చేశారని ఎమ్మెల్యే మేఘారెడ్డి గెలిచిన సంవత్సరానికి రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటికీ పట్టించుకోవడంలేదని కావున ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డును వేయించ గలరని కోరారు ఊర చెరువు నందు అలుగు పారడం వల్ల రైతులకు చాలా ఇబ్బందిగా ఉన్నదని తక్షణమే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ మండల జనరల్ సెక్రటరీ శివ రామన్ గౌడు నాగేశ్వరరావు అనురాగ్ అశోక్ రెడ్డి పరశురాం నారాయణ తదితరులు ఉన్నారు.

# బాలుడికి అండగా నిలబడి తన మనత్వాన్ని చాటుకున్న గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్



**దరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండల గద్వాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో గట్టు మాజీ ఎంపీపీ బంధువు (వినోద్ ) హైదరాబాద్ నుండి గద్వాలకు వచ్చుచుండగా రైల్వే స్టేషన్‌లో చరణ్ 12 సంవత్సరాల బాలుడు కనిపించి అటు ఇటు తిరుగుతుండగా బాలుడుని పిలుచుకొని అడగ తనకి తల్లిదండ్రులు లేరని అనాథ పిల్లవాడినని చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని వెంటనే గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ బాలుడిని వివరాలన్నీ అడిగి తన యోగక్షేమాలు అడిగి తన కావాల్సిన బట్టలు సమకూర్చి తనతోపాటు తన స్నేహితుడైన పూడూర్ పాండు కూడా బట్టలను సమకూర్చాడు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం తీసుకువెళ్లి అడిషనల్ కలెక్టర్ నర్సింగరావుని సంప్రదించి వారి సమక్షంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారులైన యన్. నరసింహ మరియు ఎస్తార్ రాణికి అప్పజెప్పడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ.జె విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో పేదరికం అన్నది ప్రతిచోట కనబడుతుంది కనుక ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాల్ని సేవల రూపంలో కాకుండా బాధ్యతగా స్వీకరించి అందరూ ఆనందంగా ఉండే సమాజాన్ని ఆకాంక్షించాలని పిలుపునిచ్చారు.

# పశుసంవర్ధక శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలో సంయుక్తంగా వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ ప్రక్రియ



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మానపాడు మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ప్రాథమిక పశువైద్య కేంద్రం మానవపాడు లో 28 వీధి కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని పశు వైద్య అధికారి డా. పుష్పలత, పంచాయతీ సెక్రటరీ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రేబిస్ వ్యాధి జోనోటిక్ వ్యాధికుక్కల నుండి మనుషులకు ఇతర మూగజీవాలకు సోకే ప్రమాదం ఉంది కావున మండలంలో కుక్కలు పెంపక యజమానులు తప్పనిసరిగా తమ పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను వేయిం చుకోవాల్సిం దిగా మానవపాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ శివశంకర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం 100 డోసులు మానవపాడు పశు వైద్యశాల యందు అందుబాటులో కలవు కావున అందరూ సద్వినియోగం చేసుకోవా ల్సిం దిగా డాక్టర్ పుష్పలత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పుష్పలత, డాక్టర్ హరిప్రియ, మాన పాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ శివశంకర్, పశు వైద్య సహాయకులు అమరవాయి బిసన్న, ఆఫీస్ సబార్డినేటు మంగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా : ఎంఈఓ ఝాన్సీ రాణి



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి (టీఎల్ఎం) మేళా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీవో శంకర్ నాయక్ హాజరై ప్రారంభించారు. అనంతరం మేళా కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా ఎంఈవో ఝాన్సీరాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎం ను ఉపయోగించడం ద్వారా బోధనాభ్యసన ప్రక్రియ సులభతరం అవుతుందని అన్నారు. ఎంచుకొన్న అంశాన్ని సులభంగా విద్యార్థులకు అర్థం చేయించడానికి ఇవి ఎంతో తోడ్పాడుతాయని అన్నారు. బహుళ తరగతి బోధనలో వీటి పాత్ర ఎంతో అవసరం ఉందని అన్నారు. పరిసరాలలో దొరికే వస్తువులతో వివిధ ఆకర్షణీయంగా టీఎలఎం సిద్ధపరిచి బోధనలో ఉపయోగించడం వల్ల బోధనను ఎఫెక్టివ్గా చెప్పవచ్చని అమే పేర్కొన్నారు. గుణాత్మక బోధన అభ్యసన ఉపకరణాల తయారిలో మెరుగైన వాటిని పరిశీలించి తెలుగు, ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టుల్లో పాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ బహుతులు ఇవ్వడం జరిగింది. బహుమతులు పొందిన అన్ని పాఠశాలలకు ఎంఈవో ఝాన్సీరాణి, కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్ రెడ్డి ప్రశంస పత్రాలతో పాటు మెమొంటో ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వేణు సోంపురం చిన్నతాండ్రపాడు గ్రామాల మధ్య రాకపోకలు పునరుద్ధరించండి



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో గత నెల కురిసిన భారీ వర్షాలకు వేణు సోంపురం, చిన్న తాండ్రపాడు గ్రామాల మధ్యన ఉన్న కాలువ వంతెన కూలిపోయింది. ఆ వంతెన కూలడం వల్ల దాదాపు 25 రోజుల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడం లేదు విశేషమేమిటంటే ప్రభుత్వ రవాణా సౌకర్యం ఉన్న గ్రామానికి బస్సువెళ్లే గ్రామాన్ని పట్టించుకోకుండా అధికారులు వదిలేశారు దీనివల్ల ప్రజలు ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే పిల్లలు కళాశాలకు వెళ్లే విద్యార్థులు రోజువారి పనులకు వెళ్లే ఆడవారు మగవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి త్వరితగతిన వంతెన నిర్మాణమును పూర్తి చేసి గ్రామాల మధ్య రాకపోకలు పునరుద్ధరించాలని దేవస్థానం ధర్మకర్త మాజీ సర్పంచ్ రామమూర్తి ఈ సందర్భంగా అధికారులను కోరారు.

## ధన్వాడ మండలంలో యూరియా ఎరువుల కొరత ఏమాత్రం లేదు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** 2025 ఏప్రిల్ నుండి ఆగస్టు 23 వరకు మొత్తం 662.58 మెట్రిక్ టన్నులు అనగా సుమారు 14,724 బస్తాల యూరియా రైతులందరికీ పంపిణీ చేయబడింది. ఇది గత సంవత్సరం ఇదే సమయంలో ఇవ్వబడిన బస్తాల కంటే ఎక్కువ. రైతులు తమ పంట అవసరానికి సరిపడినంత మాత్రమే యూరియా తీసుకోవాలి. ఎక్కువగా తీసుకొని నిల్వ (స్టాక్) చేసి ఉంచడం వలన ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతాయి. రోజువారీగా కొత్తగా యూరియా నిల్వలు మండలంలోని విక్రయ కేంద్రాలకు చేరుతున్నాయి. అందువల్ల యూరియా అందుబాటులో కొనసాగుతుంది. యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని మరోసారి స్పష్టం చేస్తున్నామని బి నవీన్ కుమార్ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## పత్తిపంట పరిశీలన శిరసనగండ్ల ఏఈవో వంశీ



**చారకొండ, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంట వేరు వ్యవస్థ చుట్టూ అధికంగా నీరుచేరిమొక్కల వేర్లకు ఏమాత్రం అక్సిజన్ అందక ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని రైతులు వెంటనే పత్తిపంటకు అంతర కృషి చేయాలని ఏఈవో వంశీ అన్నారు. శనివారం మండలంలోని సిరసనగండ్లలో రైతులు వేసిన పత్తి పంటను ఆయన పరిశీంచారు. ప్రస్థుతం పత్తిపంటకు తామర పురుగులు పెనుబంక, తెల్ల/పచ్చ దోమల ఉధృతి ఎక్కువగా ఉండడం గమనించడం జరిగిందని అన్నారు. ఫిప్రోనిల్, ఏసీఫేట్/ ఇవి నిడక్లోప్రిడ్ కాంబినేషన్లో ఉన్న మందును నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పత్తి పంటలో పూత రాలకుండా ఫార్ములా- 4/ ఫార్ముల-6 మం దును నిటీలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఈఓ వంశీ అన్నారు.

## రైతు సంఘం మహాసభలకు ఆహ్వానం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 25, 26 తేదీల్లో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకెఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఊట్కూరు మండలంలోని ఎరగడ్‌పల్లి, మొగ్దుంపూర్ గ్రామాల్లో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప, గ్రామ నాయకులు భీమేష్, రాము, నర్సింహా, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం, సెప్టెంబర్ 13న మహా లోక్ అదాలత్

### - డి జే. బోయ శ్రీనివాసులు




**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాజీ మార్గమే రాజ మార్గం అని అందుకోసం సెప్టెంబర్ 13న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డి నేషన్ మీటింగ్లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న శనివారం రోజున జాతీయలోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డునని న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని అన్నారు. ఈ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్6 కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్నదొం గతనం కేసులు, కరోనా సమ యంలోని పెండింగ్‌లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్ , క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను,ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసుల గురించి ఆరాదీశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి మనోజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్ లింగయ్య, కౌన్సెలర్-కమ్-కోఆర్డినేటర్, భరోసా సెంటర్ ప్రమీల, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సఖి సెంటర్ కవిత మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి

### - పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కమలాకర్ రావు




**చారకొండ: మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కమలాకర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర సంఘం, జిల్లా శాఖ అదేశానుసారం శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నపాఠశాలలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ అమలు కొరకు సెప్టెంబరు 1న హైదరాబాద్ లోని ఇందిరపార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా పోస్టరును తహసీల్దార్ అద్దంకి సునిత, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంఈవో ఝాన్సీరాణి, కాంప్లెక్స్ హెచ్ఎం భగవాన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కమలాకర్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రతకు అడ్డంకిగా ఉన్న సీపీఎస్ ను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు మాట ఇచ్చిందని అన్నారు. సీపీఎస్ ను రద్దు చేసా మని చెప్పిన హామీని అమలు పరిచి 1980 పెన్షన్ రివైజ్డ్ చట్టం ప్రకారం ఓల్డ్ పెన్షన్ స్కీం ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరపార్క్ వద్ద నిర్వహించే వ హాధర్నాలో సీపీఎస్, ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు జంగునాయక్, వ పండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి సత్యనారయణ, గీత, ప్రశాంత్ కుమార్, మహేష్, రజిని, రజిత, కవిత, మన్సూర్, అహ్మద్, శివరామకృష్ణ ఆసంఘం రాష్ట్ర జిల్లా బాధ్యులు, ప్రాధమిక సభ్యులు, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ విక్రయంపై అరుణోదయ ఫర్టిలైజర్స్ లైసెన్స్ సీజ్

### - అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. డి ఓ ఎన్ యశ్వంతరావు



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ అధికారుల తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు విక్రయించిన శ్రీ అరుణోదయ సీడ్స్ అండ్ ఫర్టిలై జర్స్ షాప్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు. శనివా రం ఆ షాప్ లైసెన్స్‌ను 15 రోజులు సస్పెండ్ చేస్తూ అధికారుల బృందం సీజ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే డీలర్ పీవోఎస్ మిషన్‌లో ఎంట్రీ చేయకుండా, ఎరువులను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా రైతులకు నేరుగా విక్రయం చేసినట్టు అధికారులు గుర్తించారు. లారీ నుండి యూరియాను గోదాంలో లోడు దింపకుండానే ఎరువులు నేరుగా రైతులకు అమ్మడం చట్టరీత్యా నేరమని తేల్చారు. ఎంఆర్పి ధరకంటే ఎక్కువ రేటు కు అమ్మినట్లు కూడా నిర్ధారణ కావడంతో షాపుపై 15 రోజులపాటు నిషేధం విధించారు. తనిఖీలలో భాగంగా డీలర్ వద్దకు 270 బస్తాలు వచ్చినప్పటికీ వాటిలో 40 బస్తాలు అక్రమంగా విక్రయించగా, మిగతా 230 బస్తాలను అధికా రులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్టాక్‌ను ఎంఆర్పి రూ.266.50కి రైతులకు ప్రత్యక్షంగా విక్రయించారు. డిఓ ఎన్. యశ్వంత్‌రావు, ఏడిఏ చిన్న హుస్సేన్, ఏఓ శిరీష, ఏఈవోలు బాలస్వామి, ముజీపు, జానకిరామ్, రవి, అనిల్, మల్లేష్, వినోద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమించిన ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకి అప్పగించాలి

- **కళాశాలకు రోడ్డును నిర్మించాలి**
- **ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలను సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కి ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని తిరిగి కళాశాలకు అప్పగించేలా చూడాలని అలాగే కళాశాలకు సీసీ రహదారిని 30 మీటర్ల రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన మైదాన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించు కోవడం జరిగిందని, కళాశాలకు మైదానం లేక విద్యార్థులు క్రీడలు ఆడటానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కళాశాలకు వెళ్లే దారి మట్టి దారి కావడంతో వర్షం పడి గుంతల మయంగా మారి విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ విజ్ఞప్తి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లాకేలో భారత్ కన్వీనర్ రమేష్ ,నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్ యాదవ్, కళాశాల ప్రెసిడెంట్ శివ, భరత్, నిశాంత్, మున్న, ప్రసాద్, బాలకృష్ణ, రాము, విద్యార్థులు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
24 ఆగష్టు 2025

### బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అచ్చంపేట మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో



మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతీ అధ్యక్షతన తాహసిల్దార్ కార్యాలయంలో అచ్చంపేట ఎమ్మార్వో సైదులు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా లక్ష్మీ పథకం ద్వారా ప్రతి నెలా ప్రతి మహిళా కు 2500 రూపాయలు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. రైతు భరోసా ద్వారా ఎకరానికి 15వేల రూపాయలు అని చెప్పి 12,000 కే కుదించి అసంపూర్తిగా అమలు చేస్తున్నారని. రుణమాఫీ 2 లక్షల రూపాయలు అసంపూర్తి, పూర్తిస్థాయిలో అమలు కాలేదని. 5) వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు 12 వేల రూపాయలు. వరి పంటకు 500 రూపాయల బోనస్. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు బదులు బలహీన వర్గాలకు ఇల్లు లేని వారిని మరిచి కాంగ్రెస్ కార్యకర్తలకే కట్టబెట్టడం. యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తామని విద్యార్థులను మోసం చేయడం. నిరుద్యోగ భృతి ప్రతి నెల 4000 రూపాయలు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటును విస్మరించిందని. చేయూత పథకం ద్వారా ప్రతి నెల వృద్ధాప్య పింఛను 4వేల రూపాయలు ఇస్తామని చెప్పి వృద్ధులను మోసగించడం, ఈ విధంగా 420 దొంగ హామీలు ఇచ్చి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ చేస్తుందన్నారు.

### సీఎం పీఏ జైపాల్ రెడ్డి తండ్రి మృతి పట్ల ఎమ్మెల్యే వంశీకృష్ణ సంతాప

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి గారి తండ్రి అకాల మరణం పట్ల అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే



తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు

### మహబూబ్ నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా కొమ్ము భరత్ భూషణ్

**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ను శనివారం రోజున కొత్తకోటలో కలిసి శాల్వతో తో సన్మానం చేసిశు



భాకాంక్షలు తెలియజేసిన మదనాపురం వంగూరు రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డితో పాటు మండల బిజెపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు శెట్టి, మిరాశిపల్లి శ్రీనివాసులు ,కృష్ణ యాదవ్, నితిన్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నేత సింగోటం నాయుడు ఆకస్మిక మృతి బాధాకరం కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాల్మీకి సంఘం మాజీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సింగోటం నాయుడు కుటుంబాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు ఈ



సందర్భంగా సింగోటం నాయుడు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వనపర్తి మున్సిపాలిటీలో కాంట్రాక్టర్గా పనిచేసేవాడని, కుటుంబానికి ఆదెరువుగా ఉన్న పెద్దదిక్కు మృతి చెందడంతో కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను సహాయ సహకారాలు అందజేస్తానని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ హైదరాబాద్ ముఖ్య కార్యనిర్వాహకుడు కే బి నాయుడు, వనపర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ భువనేశ్వరి శ్యామ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, దేవన్ననాయుడు, మైనార్టీ నాయకులు లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం:

**- సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు**

**వనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు







నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓ లు ఏపీఐవోలు, పాల్గొన్నారు.

## సురవరం చిత్రపటానికి ఘన నివాళులు

**- సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారత విప్లవోద్యమానికి తీరని లోటు**

**- సిపిఐ సీనియర్ నాయకులు ఎం.నరేందర్ రెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** కమ్యూనిస్టు దిగ్గజం, సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత విప్లవోద్యమానికి తీరని నష్టదాయకమని సిపిఐ సీనియర్ నాయకులు ఎం.నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకట్రామారెడ్డి భవన్ లో సిపిఐ శ్రేణులు సిపిఐ అగ్ర నేత,మార్క్సిజ అపర మేధావి దివంగత సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప కమ్యూనిస్టు అన్నారు. జాతీయ అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను సవాళ్ళను 20 సంవత్సరాల ముందే వాటి ప్రమాదాలు పర్యవసనాలను పసిగట్టిన మేధావి అన్నారు. పార్టీ శ్రేణులను సమరశీల పోరాటాల వైపు నడుపుతూ భారత విప్లవోద్యమాన్ని ఉరకలు పెట్టించారని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలం,సురవరం సుధాకర్ రెడ్డి అమ్మమ్మ గ్రామమైన కొండ్రావుపల్లిలో జన్మించాడన్నారు. బాల్యంలో అలంపూర్ తాలూకా కంచుపాడు స్వగ్రామంలో ఉన్నత విద్య విద్య కర్నూల్ లో కొనసాగిస్తూ ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యార్థంగా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ రథసారథిగా నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ పాలకుల విధానాలపై సమరశంఖం పూరించాడని కొనియాడారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ రెడ్డి,సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి బి.పరమేశ్వర్ గౌడ్, ఉమ్మడి జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డపార నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్,డి.రాము, కొండికంటి పద్మావతి, సిపిఐ జిల్లా నాయకులు కోటకద్ర నరసింహ, సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాష, నాయకులు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

### దుప్పల్లి గ్రామాన్ని చెందిన పేదింటి బిడ్డ నారాయణచారికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్

**- అభినందనలు తెలిపిన దుప్పల్లి గ్రామ ప్రజలు**

**మదనాపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా, దుప్పల్లి గ్రామవాసులు జానకిరామాచారి - సరోజ దంపతుల కుమారుడు నారాయణచారి గణిత శాస్త్ర విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ ఎన్.కిషన్ పర్యవేక్షణలో " థర్మో కన్వెక్టివ్ స్టబిలిటీ ఆఫ్ ఏ క్యాసన్ నానో ఫ్లూయిడ్ ఇన్ ఏ హారిజాంటల్ లేయర్ ఇన్ డిఫరెంట్ ఎక్స్టర్నల్ ఫీల్డ్స్ : లినియర్ అండ్ వీక్లి నాన్ లినియర్ ఎనాలిసెస్ " అనే అంశంపై పలు పరిశోధన పత్రాలు ఇంటర్ నేషనల్ జర్నల్స్ లో ఆవిష్కృతం గావించి, వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో రీసెర్చ్ సెమినార్లు ప్రెజెంటేషన్ లు ఇచ్చి ఉస్మానియా యూనివర్సిటీకి థీసిస్ సమర్పించినందుకు డాక్టరేట్ పట్టా అందించింది. నారాయణచారి నిరుపేద కుటుంబం నుంచి వచ్చినప్పటికీ గణితం అంటే ఎంతో మక్కువ.తన విద్యాభ్యాసం ప్రాథమిక పాఠశాల దుప్పల్లి లో ప్రారంభం అయ్యి డిగ్రీ వరకు ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసి ఉన్నత విద్య కోసం ఉస్మానియా యూనివర్సిటీ లో ఉత్తమ ర్యాంకులు సాధించి పీజీ, బీఈడీ పూర్తి చేసి గణితంలో దేశంలోనే అత్యున్నత యూజీసీ జేఆర్ఎఫ్ సాధించి



పీహెచ్డీ అడ్మిషన్ పొంది పూర్తి చేశారు. తన రీసెర్చ్ కొనసాగిస్తూనే ఎంతో మంది పీజీ విద్యార్థులకు సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ శిక్షణ అందించేది. 2024 లో ప్రకటించిన టీఎస్పీఎస్సీ జూనియర్ లెక్చరర్స్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంక్ పొంది జేఎల్ ఉద్యోగ నియామక పత్రం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. విద్యకి పేదరికం అడ్డు కానేరదు పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించి వందేండ్ల ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందినందుకు, జేఎల్ ఉద్యోగం సాధించినందుకు గాను ఓయూ ప్రొఫెసర్లు, విద్యార్థి సంఘ నాయకులు, మిత్రులు, బంధువులు, దుప్పల్లి గ్రామస్థులు, మండల నాయకులు నారాయణచారికి అభినందనలు తెలిపారు.

### ఏఐయుకెఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి - ఏఐయుకెఎస్ జిల్లా నాయకులు డీ.ఆనంద్

**కృష్ణ మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) లక్ష్మణ్ అధ్యక్షతన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో 25, 26 తేదీలో నిర్వహించే రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐయుకెఎస్ జిల్లా నాయకులు డీ.ఆనంద్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఖాన్దొడ్డిలో ప్రథమ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐయుకెఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో దేశంలోని రైతాంగం సంక్షోభంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలు పంటలు వేసుకుని రెండు నెలలు కావస్తున్న సకాలంలో ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని మండిపడ్డారు. దీనికి తోడు ఆకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్న కనీసం పట్టింపు లేక కేంద్ర మంత్రులు



రాష్ట్రం పైన, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన మాటలు దాట వేస్తు చేతులు దులుపుకోవడం సిగ్గుచేటను ఆయన విమర్శించారు. వేంటనే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, యూరియా ఎరువులు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకోని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రత్యేక చట్టం చేసి ఎమ్ఎస్. స్వామినాథన్ సిఫారసును అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మహాసభలను రైతులు,రైతు కూలీలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివేళ్లి సభను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవ్,తాయప్ప,హన్మంతు, లక్ష్మణ్, శరణప్ప, కిరేష్, తాయప్ప, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానది నీళ్లతో ఆంజనేయ స్వామికి ఆలయంలో జలాభిషేకాలు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని కరివేన గ్రామంలో గ్రామస్తులు శనివారం నాడు కృష్ణానది నీళ్లను తీసుకువచ్చి ఆంజనేయ స్వామికి దేవాలయంలో జలాభిషేకాలు చేశారు.గ్రామంలోని ట్రాక్టర్లలో బిందెలకు జూరాల సమీపంలోని కృష్ణా నది జలాలతో అభిషేకం చేపట్టారు. పంటలు సమృద్ధిగా పండి,గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.అత్యంత భక్తిశ్రద్ధలతో ట్రాక్టర్ల ర్యాలీ గుండా భజనలు నిర్వహించారు.మహిళలు బొడ్డెమ్మలతో, యువకులు నృత్యాలతో అలరించారు. గ్రామ నాయకులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం బాటిల్ రాకెట్ ప్రయోగం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** బాలుర ప్రాథమిక పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత మాట్లాడుతూ 2023లో చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండింగ్ కావడాన్ని గుర్తుగా ఈ దినోత్సవాన్ని 2024 నుంచి జరుపుకుంటున్నామని తెలిపారు.భారత అంతరిక్ష పరిశోధనలో ఇస్రో శాస్త్రవేత్తల కృషి, రాకెట్ సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం బాటిల్ రాకెట్ ప్రయోగం చేసి న్యూటన్ మూడవ నియమాన్ని వివరించారు. రాకెట్ ఎగిరిన దృశ్యం చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో చదువుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా దేశానికి సేవలందించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## విద్యాశాఖ అలింకో సంస్థ ఆధ్వర్యంలో బాలబాలికలకు పరికరాల నిర్ధారణ పరీక్షలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** విద్యాశాఖ మరియు అలింకో సంస్థ ఆధ్వర్యంలో శనివారం 23 ఆగస్ట్ రోజున రోజున కొత్తకోటలో గల భవిత కేంద్రం దగ్గర ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు ఉపయోగకరమైన పరికరాలు కొరకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కొత్తకోట మదనాపూర్ ఆత్మకూరు అమర్చింత పెబ్బేరు మండలాల నుంచి 40 మంది ప్రత్యేక అవసరాలు బాలబాలికలు హాజరైనారు దీనిలో 29 మంది బాల బాలికలకు నిర్ధారణ శిబిరంలో సెలెక్ట్ కావడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో జిల్లా సీఎంఓ ప్రతాపరెడ్డి, ఏపీఓ శ్రీధర్ రెడ్డి, మండల విద్యాధికారి కృష్ణయ్య , హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కొత్తకోట మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పీజే బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కార్యకర్తలు జిల్లాలో ఉన్నటువంటి ఐఆర్పీలు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోటూరు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** సిపిఎస్ రద్దు చేస్తూ ఓపిఎస్ విధానాన్ని ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ గోటూర్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. తపస్ నారాయణపేట జిల్లా కార్యదర్శి సికిందర్ మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రామ్ రెడ్డి నాగార్జున రెడ్డి శ్రావణి అయ్యప్ప రెడ్డి రవీందర్ పాల్గొనడం జరి గింది.

## బీచుపల్లి ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** నడిగడ్డ ప్రజల ఇలవేల్పు బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సందీప్ వాల్మీకి పూజారులు మేళతాళాలతో పవిత్ర కృష్ణానది జలాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు మంగళహారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రామన్ గౌడ్ సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం



**మల్దకల్ మేజర్‌న్యూస్:** భక్తుల కోరిన కోర్కెలు తీరుస్తూ నడిగడ్డ లోనే కాక రాష్ట్రంలోనే ఏకైక హరిహరాదుల క్షేత్రం ఆదిశిల క్షేత్రం మలదకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. దేవాలయంలో ఉదయం వాల్మీకి పూజారులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి భక్తుల సందడి ప్రారంభమైంది. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ వారు అన్నప్రసాదాన్ని అందజేశారు. శ్రావణమాస చివరి శనివారం కావడంతో సుదూర ప్రాంతాల భక్తులు దేవాలయానికి వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. అలాగే మల్దకల్ తహసిల్దార్ ఝాన్సీ రాణి స్వామి వారిని దర్శించుకోగా ఆమెకు దేవాలయ తరపున శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు రామచంద్రారెడ్డి దామ మురళి రాముడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మఖ్తల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో శనివారం స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. లయన్ శరణప్ప మనుమరాలు, గీతా అంబ్రేష్ ల కూతురు శ్రీనిక మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని ఆలయ ఆవరణలో సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సత్య ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డాక్టర్ శ్రీరామ్, ఎ.రవి కుమార్, కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, కట్టా వెంకటేష్, పాపిరెడ్డి, రవికుమార్ గౌడ్, వాకిటి రమేష్, రాజేష్ గౌడ్, స్థానికులు గూడూరు అజయ్ , తదితరులు పాల్గొన్నారు.

## తపస్ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు



**కొత్తకోటరూరల్ మేజర్‌న్యూస్:** కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ తొలగించి, ఉపాధ్యాయులందరికీ, ఉద్యోగులందరికీ, పాత పెన్షన్ కల్పించాలని, తపస్ సంఘ ఆధ్వర్యంలో, పెన్షన్ విద్రోహ దినంగా నల్ల బ్యాడ్జీలతో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. నిరసన కార్యక్రమంలో భాగంగా తపస్ మండల బాధ్యులు అరవింద్ రెడ్డి, సీనియర్ తపస్సంగ బాధ్యులు, దేవన్న మీరాసిపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కువిచ్చేసి, ఉపాధ్యాయులందరితో, నల్ల బ్యాడ్జీలను ధరింపజేసి, నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానీ ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సిపిఎస్ భూతాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులకు అంటించి, పెన్షన్ హక్కును కాలరాస్తున్న ఈ ప్రభుత్వాలకు, కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ని తొలగించి, పిఎఫ్ఆర్డిఏ చట్టాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ని పునరుద్ధరించాలని, మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు, కొత్తకోట మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి,తపస్ సీనియర్ సభ్యులు దేవన్న,సీనియర్ ఉపాధ్యాయులుసత్యనారాయణ, విష్ణువర్ధన్, బుచ్చాచారి, సురేష్, స్వరూప, రాజారెడ్డి, శ్వేతా పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**కోడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన బాలరాజు (40) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఓ పంట పొలంలో పడగా గమనించిన ఎస్సీ కాలనీ యువకులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలదు. మృతుడి భార్య గత సంవత్సరం కుటుంబ కలహాలతో మృతి చెందింది. దీంతో పిల్లలు అనాథలు అయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

## ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టిబి క్యాంప్ విజయవంతం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టీబీ అవగాహన %డ% వైద్య పరీక్షల క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నుండి మొబైల్ హై-క్వాలిటీ ఎక్సరే యంత్రంను ప్రత్యేకంగా తీసుకురావడం జరిగింది. ధన్వాడలోని వివిధ వార్డుల నుండి టీబి లక్షణాలు మరియు జ్వరంతో బాధపడుతున్న రోగులు ఈ క్యాంప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష క్యాంప్‌కు హాజరైన వారందరికీ మెడికల్ చెకప్ చేసి, అవసరం ఉన్నవారికి చెస్ట్ ఎక్సరే , రక్తపరీక్షలు నిర్వహించారు. క్యాంప్‌లో డాక్టర్ మునీర్, అనురాధ, కే. ప్రసాద్, శ్రీధర్, సూపర్వైజర్ కథలప్ప , ల్యాప్తాగ్నషన్ నరేష్, బాలరాజ్ , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు - పాత పెన్షన్ అమలు చేయాలని తపస్ డిమాండ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులపై అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, డిప్యూటీ తహసీల్దార్ పర్వు నాయక్‌కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సభ్యులు వినతిపత్రం సమర్పించారు. జీవో 28 వెలువడిన రోజును 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తూ, తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాము. ఇది ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రతను కల్పిస్తుంది," అని అన్నారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, మల్లారెడ్డి, సభ్యులు మహేశ్, బుచ్చయ్య, రాజు, హనుమంతు, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు - పాత పెన్షన్ అమలు చేయాలి : తపస్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తపస్ మండల అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో తహసిల్దార్ చింత రవికి వినతిపత్రం అందజేశారు. తపస్ నాయకులు పేర్కొంటూ %-% "2014 ఆగస్టు 23న జి.ఓ. నంబర్ 28 ద్వారా తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగులందరినీ సిపిఎస్‌లోకి చేర్చారు. ఈ విధానం ఉద్యోగుల పాలిట భూతంలా మారింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా కోశాధికారి కిషోర్ మాట్లాడుతూ %-% "సిపిఎస్ సమస్యపై ప్రభుత్వం ఉద్యోగుల ఆందోళనను సీరియస్‌గా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో తపస్ మండల కార్యదర్శి గోపాల్, నాయకులు నర్సింగప్ప, రాములు, మాణిక్ ప్రభు, శివరాజ్, వెంకటేష్ గణప, బస్వెష్, వెంకట్ రెడ్డి, నరసింహులు, జయశ్రీ, కవిత, విజయలక్ష్మి, వసుంధర, శిరీష, ధనుంజయ, పృథ్వీరాజ్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నందికర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నందికర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో వినాయక చవితి ఏర్పాటు చేసుకొనే మండలం నిర్వాహకులు ప్రతి ఒక్కరు కూడా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ లో ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వినాయక భక్తి బృందాలు పాటించాలన్నారు. రహదారులకు అడ్డం లేకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ వైర్లు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం వచ్చినప్పుడు వినాయక మండపం లోపలకి నీళ్లు పోనివ్వకుండా ఉండాలని, మండపం వద్ద ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పెద్దమనుషులు తప్పనిసరిగా ఉండాలని, వినాయక మండపం వద్దా ఎలాంటి డాన్సులు, డిజేలకు అనుమతులు లేవన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను వద్దకు ఈతరాని వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదన్నారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నందికర్ తెలిపారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని శాంతి మీటింగ్ ఏర్పాటు చేసిన ఐజ పోలీసులు



**ఐజ మేజర్ న్యూస్ :** రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మీలావుద్దీన్ నబి పండగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంతరాలు జరక్కుండా సంతోషంగా జరుపుకోవాలని ఐజ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. ఐజ పట్టణంలో ఉన్న వివిధ మతాల పెద్ద మనుషులను స్టేషన్ కు పిలిపించి శాంతి మీటింగ్ ను ఏర్పాటు చేసిన ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అందరూ కలిసిమెలసి ఉండాలి అన్ని విషయాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉండాలి, ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువ పండగలు వస్తున్నందున ప్రజలు శాంతిగా పండగలు జరుపుకోవాలి అంతే కానీ ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలి అని అన్నారు. రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మీలావుద్దీన్ నబి, పండగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు సంబంధించిన మత పెద్దలు,ఎస్సై 2,తరుణ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి పన్నును ఆన్లైన్ ద్వారా నే చెల్లించాలి-మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పరిధిలో ఉన్న మిషన్ భగీరథ మరియు మున్సిపల్ నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి గృహ యజమానులు మీ యొక్క నీటి పన్నును నేరుగా ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చని లేదా మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్లో చెల్లించాలని తెలియజేశారు. ఇదివరకే మీ యొక్క నీటి పన్నును మాన్యువల్ రిసెప్ట్ ద్వారా చెల్లించినట్లయితే అట్టి వివరాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు మరిన్ని వివరాలకు 9182706723 కి సంప్రదించగలరు తెలిపారు.

## సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం సిపిఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్ గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** నల్గొండ మాజీ ఎంపీ, సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు ఆశోక్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు. అర్పించి సంతాప వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు, డాక్టర్ చిలివేరు సత్యం, మద్ది నారయణరెడ్డి, జెల్ల బాలయ్యగౌడ్, భూత్పూర్ శంకరయ్య, కుకుడాల శ్రీనివాస్, రాములు, కృష్ణయ్య, తంగెళ్ల తిరుమలేష్ గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి సేవ చేయడం గొప్ప అదృష్టంగా భావించాలి

### - డాక్టర్ రేట్ పొందిన సతీష్ యాదవ్‌ను సన్మానించిన బాల్యమిత్రులు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సమాజ సేవ చేయడం గొప్ప అదృష్టంగా భావించాలని బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సతీష్ యాదవ్ ను గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని బాల్యమిత్రులు కొనియాడారు. పేద ప్రజలకు సేవ చేయడం ఒక గొప్ప సాహసం, అది ఒక వరం. ఇదే అంశంలో సతీష్ యాదవ్ గారికి డాక్టరేట్ తెచ్చి పెట్టిందనీ. వివరించిన రావుస్, వాగ్దేవి కాలేజీల యాజమాన్యం మరియు చిన్ననాటి మిత్రబృందం. శనివారం ఉదయం నుండి వాగ్దేవి కాలేజ్, మరియు చిన్ననాటి స్నేహితులు, రావుస్ కాలేజ్ యజమాన్యాలు డాక్టరేట్ తెచ్చుకున్న మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షునికి ఘన సన్మానం చేశారు.వారు మాట్లాడుతూ వనపర్తి లో సతీష్ యాదవ్ చేసిన సేవలు మర్చిపోలేనివని ఒకపక్క ప్రజా సేవ చేస్తూ మరొకపక్క ప్రజల అవసరాలు సమస్యలను పరిష్కరిస్తున్నాడని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నాడని, అంతేకాకుండా మంచిర్యాంకులు ఉన్నత స్థానాలు అధిరోహించిన వారిని సత్కరిస్తూ అందరికీ ఆదర్శం అయ్యాడని ఇది నచ్చే మేము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సతీష్ యాదవ్ ను సన్మానిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవి కిరణ్ చందాపూర్ శ్రీకాంత్ యాదవ్ సన్మానం చేశారుఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మెంట్స్, మరియు మిత్రులు, రావుస్ కాలేజ్, వాగ్దేవి జూనియర్ కాలేజ్, విజేత డిగ్రీ కాలేజ్ యజమాన్యాలు పాల్గొన్నారు.

## జి.ఓ.28 రద్దు చేయాలని సిపిఎస్ ఉద్యోగుల బ్లాక్ డే



**లింగాల మేజర్ న్యూస్:** కంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపియస్) ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపి ఎస్ ను పునరుద్ధరించాలని సిపిఎస్ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం లింగాల లోని జడ్పీహెచ్ఎస్ ,తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎస్ ఉద్యోగులు జరిగిన బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీ.పీ.ఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం ఉరితాడు బిగించిందని వాపోయారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు అప్పటినుండి ప్రతి ఏడాది ఆగస్ట్ 23 న జీవో 28 కి సిపిఎస్ కు వ్యతిరేకంగా బ్లాక్ డే పాటిస్తూ నిరసన వ్యక్తం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నట్లు గుర్తుచేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాత పెన్షన్ అమలు చేస్తారా లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసిందని కానీ అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతా మంటూ పిఎఫ్ఆర్డీఏ తో ఒప్పందం చేసుకుందని పేర్లోన్నారు. మేనిఫెస్టో పేర్కొన్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జివో 28 ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ జీ, గిర్ధవరి అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ తో పాటు సంఘా నాయకులు రాజా, ధర్మంసింగ్ శివకుమార్, సురేష్, కవితా రాణి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, శశికళ, సుజాత, యాదమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో తమ పండుగలు జరుపుకోవాలి : కోస్గి ఎస్ఐ బాలరాజు



**కోస్గి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా శనివారం కోస్గి పోలీస్‌స్టేషన్‌లో అన్ని మతల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు,నిర్వాహకులు ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని ఎస్సై బాలరాజు అన్నారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పండుగలను ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలు శాంతియుత వాతావరణం జరుపుకోవాలని ఉత్సవాల ర్యాలీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా జరగాలని అందుకు కావలసిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. డిజె సౌండ్ సిస్టమ్స్ అధిక శబ్దం చేసే పరికరాలకు అనుమతి లేదని వివరించారు. ర్యాలీలు ఊరేగింపులుప్ నిర్ణయిత సమయాల్లో మాత్రమే నిర్వహించాలని తెలిపారు రెండు మతాల ఉత్సవాలు ఒకేసారి జరుగుతున్న సందర్భంలో పరస్పర సహనంతో వ్యవహరించాలని సూచించారు. పండగల సమయంలో యువకులు సంయమానం పాటించాలని, పెద్దలు యువకులకు దిశ నిర్దేశం చేస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియాలో అపార్థాలు కలిగించే పోస్టులు పెట్టరాదని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ చట్టాలు, నియమాలను పాటించి ఉత్సవాలను ఆహ్లాదంగా శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీధర్, విద్యుత్, మున్సిపల్ అధికారులు, వివిధ మండల అధికారులు, హిందూ ముస్లిం మత పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడికి పెద్ది బాలయ్య కు ధర్మ సమాజ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం ధర్మసమాజ్ పార్టీ మరియు బిసి కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులుగా పెద్ది బాలయ్యను ఘనంగా సన్మానించారు.గౌనికాడి రాములు యాదవ్ మాట్లాడుతూ బీసీలు ఏకమై రాజ్యాధికారం సాధించాలని బీసీల తోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని బీసీలు రాజకీయ చైతన్యంతో మిగతా వర్గాలను కలుపుకుని ముందుకు నడవాలని బీసీ రాజ్యాధికార ఆలోచన విధానాన్ని విస్తృతం చేయాలని నూతనంగా ఎన్నికైన పెద్ది బాలయ్య ముదిరాజ్ గారికి సన్మాన కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరడమైనది మనమెంతో మనకంత ఓటు చైతన్యంతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని సూచించడం జరిగింది. భవిష్యత్తులో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకుని విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి 2028 ఎన్నికల లక్ష్యంగా పనిచేస్తామని పెద్ది బాలయ్య సన్మాన గ్రహీత మరియు కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాపల భాస్కర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి పండుగ సాయన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు రాజమౌళి ముదిరాజ్ పిజి మహేష్ ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు దాసరి సాయికుమార్ ముదిరాజ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శివ ముదిరాజ్ మిరాసి పల్లె శివ ముదిరాజ్ కోశాధికారి వీరపాగ రామకృష్ణ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిన్నపాగ అశోక్ నాగరాజు కురుమన్న ఈశ్వర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి, సిపిఎస్ రద్దు చేయాలని నల్ల : బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన



**లింగాల, మేజర్‌న్యూస్:** సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని (ఓపీఎ)నుపునరుద్ధరించాలని తపస్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైగా ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఎలాంటి భరోసా ఇవ్వని సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు ఈ సతీష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మంజులత, ఖదిర్ పాషా, శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలలలో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలుపారు.

## పేటలో విద్యుత్ అంతరాయం. ఉదయం 10 నుండి 4 గంటల వరకు

నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : నారాయణపేట పట్టణంలో ఆదివారము ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. చౌక్ బజార్, సరాఫ్ బజార్, దర్గా రోడ్డు మార్గంలో నూతన లైన్ ఏర్పాటు తోపాటు, దర్గా ప్రాంతంలో ఒకే చోటు ఉన్న మూడు విద్యుత్తు నియంత్రికలను వివిధ ప్రాంతాలకు మార్చుతున్నందున ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు. విద్యుత్ హెచ్చు తగ్గులను నివారించేందుకు నియంత్రికలను మార్చుతు న్నామని పత్రికా ప్రకటనలో తెలిపారు. కావున ఈ విద్యుత్ అంతరాయానికి వ్యాపార వర్గాల వారు మరియు స్థానిక ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

## మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు



చిన్న చింతకుంట మేజర్ న్యూస్ : సిపిఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని దేవరకద్ర నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు శనివారం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు అనంతరం మాట్లాడుతూ ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవి. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దం. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన కుటుంబానికి, మిత్రులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమంలో రాజు రవి కుమార్ రాజన్న హనుమంతు అంజి శ్రీను శంకర్ కేశవులు మహిళలు పాల్గొన్నారు.

## రంగనాథుని దర్శించుకున్న ఆర్టిఐ కమిషనర్లు.





శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవస్థానానికి తెలంగాణ స్టేట్ ఆర్టిఐ కమిషనర్లు వైష్ణవి, పివి శ్రీనివాసరావు, అయోధ్య రెడ్డి రాగ పురోహితులు వేదమంత్రాలతో భజంత్రీలతో గణస్వాగతం పలకడం జరిగింది. శ్రీ శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం చరిత్రను పురోహితులు వివరించడం జరిగింది. దేవస్థానము,పరిసర ప్రాంతాలను చూసి ఎంతో సంతోషంను వ్యక్తం చేయడం జరిగింది. దేవస్థానం అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. వీరితోపాటు శ్రీరంగాపురం తహసిల్దార్ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, వారి సిబ్బంది, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, వారి సిబ్బంది, పెబ్బేరు ఎస్సై యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పనులపై నిర్లక్ష్యం వాయిస్తే చర్యలు తీసుకుంటాం జిల్లా పిడి. నరసింహులు



దేవరకద్ర మేజర్ న్యూస్ : గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు కూడా ఫీల్ అసిస్టెంట్లు మేటీలు గ్రామాలలోనే ఉండి పనులు చూసుకోవాలని జిల్లా అధికారులు పిడి నరసింహులు. అడిషనల్ పీడీ ముసాయిదా బేగం. డి ఆర్ డి ఎ మరియు అధికారులు అన్నారు దేవరకద్ర మండల కేంద్రంలోని శనివారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో. కొనసాగినటువంటి సామాజిక తనిఖీ సమావేశంలో దేవరకద్ర మండలానికి సంబంధించి ప్రతి గ్రామం నుండి ఫీల్డ్ అసిస్టెంట్ మేటీలను తనకి సమావేశంలో భాగంగా వాళ్ళు చేసినటువంటి వర్కు వివరాలను జిల్లా అధికారులు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు సంబంధించి రోజువారి మాస్టర్లను తప్పనిసరిగా కరెక్టు ఉండేలా చూసుకోవాలని ఏలాంటి అవకతవకలు జరిగిన నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిడి నరసింహులు .అడిషనల్ పిడి. ముసాయిదా బేగం .డిఆర్డిఏ సిబ్బందులు .ప్రేమలత. మంజుల .సంతోష్. శృతి. ఎంపిడిఓ శ్రీనివాసరావు. ఏపీఓ వెంకటేష్ .పంచాయతి సెక్రటరీలు. ఫీల్డ్ అసిస్టెంట్లు. తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన - మండల ప్రత్యేక అధికారి సునీత



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని యన్మన్ గండ్లలో గల సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర,బీసీ కళాశాల బాలికల,బీసీ పాఠశాల బాలికల వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి సునీత ఎంపీడీవో జయరాం నాయక్‌తో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, భోజనం, పరిసర ప్రాంతాలను మొదలైన వాటిని తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుశాతం పరిశీలించి, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పంపిణీ చేయాలని ఆమె వార్డెన్లను ఆదేశించారు. విద్యార్థులతో కలసి అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి,బందమ్మ, భారతి తదితరులు ఉన్నారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన



మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అక్టోబర్ రెండు రోజు లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన నిమిత్తము శనివారం గాంధీ గ్లోబల్ మరియు గాంధీ ప్రతిష్ట ఆధ్వర్యంలో గోడ పత్రికను మహబూబ్నగర్ విద్యాశాఖ అధికారి ఏ . ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు ఈ లక్ష విగ్రహాలను ప్రతి పాఠశాలలో కళాశాలలో ఆఫీసులలో గాంధీ చిన్నవిగ్రహాలను ఏర్పాటు చేయడం అక్టోబర్ రెండు రోజు ఈ కార్యక్రమం ప్రారంభించబడుతుందని గాంధీ గ్లోబల్ మరియు గాంధీ ప్రతిష్ట జిల్లా అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూకుడు శ్రీనివాసులు ,కృష్ణయ్య ,ఖాజా మైనొద్దీన్,అల్లమారెడ్డి ,చలమారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి:



రాజోలి మేజర్ న్యూస్: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజోలి ఎస్సై %ఖ% గోకారి పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో వినాయక చవితి ఏర్పాటు చేసుకొనే మండపం నిర్వాహకులు ప్రతి ఒక్కరు కూడా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ లో ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా %ఖ×% గోకారి మాట్లాడుతూ వినాయక మండపాలు రహదారులకు అడ్డం లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు, విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, వినాయక మండపం వద్ద ఎలాంటి డాన్సులు, డిజేలకు అనుమతులు లేవన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల వద్దకు ఈతరాని వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లరాదన్నారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై %ఖ% గోకారి తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన



మల్దకల్ మేజర్ న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శనివారం ఎంఈఓ జి సురేష్ ఆధ్వర్యంలో సిపిఎస్ నూతన పెన్షన్ విధానం రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 2023- 2024 న ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ జీవో నెంబర్ 28 అమలు చేస్తూ నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఇట్టి జీవో కు పాత పెన్షన్ స్కీం అమలు చేసి ఉద్యోగుల హక్కులను కాపాడాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి జి సురేష్ ఉపాధ్యాయులు రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అష్టవర్ణాలు - అష్టపద్మాల తో వైభవంగా అష్టలక్ష్మి మహా పూజ



కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్: కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత నెల రోజులుగా శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలలో భాగంగా శ్రావణమాసం చివరి రోజు శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమా చంద్రకాంత్ ఆధ్వర్యంలో అష్ట వరసిద్ధి - అష్టదళ - అష్టలక్ష్మి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస మూర్తి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఎనిమిది మండపాలను ఏర్పాటు అట్టి మండపాలను ఎనిమిది వర్ణాలతో అలంకరించి ఆదిలక్ష్మి , ధాన్యలక్ష్మి , ధైర్యలక్ష్మి , గజలక్ష్మి , సంతానలక్ష్మి , విజయలక్ష్మి , విద్యాలక్ష్మి , ధనలక్ష్మి , అవతారములలో అమ్మావార్లను ఏర్పాటు చేసుకుని ఎనిమిది మండపాలలో ఎనిమిది వర్ణాల చీరలు ధరించిన మహిళలు కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఇటీవల వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన భీమా ప్రసన్నలక్ష్మి మరియు వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన భీమా బాలకృష్ణ గార్లను ఆర్యవైశ్య సంఘం తరఫున శాలువాలు , పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు భీమా ప్రభాకర్ ,కార్యదర్శి శ్రీనివాసులు , యువజన సంఘం అధ్యక్షులు శంకర్ , మరియు పట్టణ మహిళలు భీమా భారతి , పార్వతి , శాంత, విజయలక్ష్మి , శోభారాణి , చంద్రకళ , రాధిక , అనిత , స్వప్న , ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకమైన బుక్కం బావి పునరుద్ధరణ చేయండి



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పురాతన బొక్కం బావి పాడుబడిపోయి వాడుకోలేని స్థితికి చేరుకుంది అని దానిని కాపాడుకునే బాధ్యత మనందరిది అని భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి అన్నారు. ఆయన కొనసాగింపుగా మాట్లాడుతూ ఒకప్పుడు ప్రజలకు, పశువులకు, వ్యవసాయానికి ముఖ్యమైన నీటి వనరుగా ఉపయోగపడిన ఈ బావి, ఇప్పుడు చెత్త, ముళ్ళు నీరు, ముళ్ల కంచలతో నిండిపోయి పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. బొక్కం బావి అనేది ప్రజల జీవనంలో ఒక చారిత్రక వనరుగా నిలిచింది. ప్రస్తుతం బావి పాడై, ముళ్ల కంచలతో కప్పబడి, చెత్తతో నిండిపోయి, ప్రజలకు అందుబాటులో లేకుండా మారింది. వెంటనే బావిని పునరుద్ధరించి, పరిసరాలను శుభ్రపరిచి, ప్రహరీ గోడ, కంచె ఏర్పాటు చేస్తే ప్రజలకు మళ్లీ ప్రజలకు ఉపయోగంలోకి" తీసుకురావాలని అన్నారు. అలాగే, మున్సిపల్ కమిషనర్ గారిని తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నీటి వనరుగా, చారిత్రక బావి రక్షణలో భాగంగా మున్సిపాలిటీ ముందడుగు వేస్తుందని, భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ ప్రజల తరఫున ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అనంతరం అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సి.హెచ్ సైదులు కి ఈ విషయం గురించి మాట్లాడి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, మాధవాచారి, జి.రఘు, టి.కృష్ణ, పాల్గొన్నారు.

## త్వరలో ప్రారంభం కానున్న జిల్లా నూతన కోర్టు సముదాయ భవన నిర్మాణ పనులు



జోగులాంబ గద్వాల మేజర్ న్యూస్: నూతన జిల్లా కోర్టు సముదాయ నిర్మాణం కోసం పుటాన్ పల్లి స్టేజి సమీపంలోని స్థలాన్ని ఎంపిక చేస్తూ గతంలో తీసుకున్న తుది నిర్ణయంతో కొత్త కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యేందుకు అవకాశం ఏర్పడింది. జిల్లా కోర్టు భవన నిర్మాణానికై ఇదివరకే కేటాయించిన స్థలాన్ని సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల కు అప్పగించాల్సిందిగా జిల్లా కలెక్టర్ - ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి కు ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని కోణాలలో ఆలోచించి ఇదివరకే కేటాయించిన పుటాన్ పల్లి స్టేజి సమీపంలోని స్థలాన్ని ప్రభుత్వం అంతిమంగా ఖరారు చేసినట్లు లేఖలో ఉటంకించారు. టెండర్లు కూడా పూర్తి అయినట్లు పేర్కొన్నారు టెండర్లను దక్కించుకున్న కె. ఎం. వి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ తో ఒప్పందం కూడా కుదిరినట్లు కలెక్టర్ తెలిపారు 12 కోర్టు హాల్స్ తో కూడిన అయిదు అంతస్తుల విశాల భవంతిని నిర్మించనున్నట్లు సుప్రీం కోర్టు ఆమోదించిన ప్లాన్ ప్రకారం నిర్మించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కోర్టుకు నిర్మాణ పనులను 24 నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, జోగులాంబ గద్వాల తహసీల్దార్ వారు కోర్టు నిర్మాణానికి కావలసిన భూమిని 2022 జూన్ 21న పంచనామా ఆధారంగా గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి గారికి ప్రాథమికంగా అప్పగించారు. అందువల్ల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, జోగులాంబ గద్వాల గారిని %=ఐడీ% (భవనాలు), జోగులాంబ గద్వాల జిల్లా కు భూమి అప్పగింత ప్రక్రియను చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరినట్లు వారు తెలిపారు.

## తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పై నిఘ ఉంచాలి : షి టీమ్ పోలీసులు

### జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ప్రస్తుతం చదువుకుంటున్న పిల్లల పై చీటింగ్, మోసపూరిత సంఘటనలు, ఆన్లైన్ మోసాలు చెడు స్నేహితుల ప్రభావం పెరుగుతున్న దృష్ట్యా తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల కదలికల (ప్రవర్తన) పై నిఘా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలని షీ టీం పోలీసులు బాలరాజు తెలిపారు.శనివారం రోజు దామరగిద్ద మండలంలోని కానుకుర్తి గ్రామ మహిళలతో నారాయణపేట షి టీం పోలీసులు పిల్లల చదువు, వాళ్ల ప్రవర్తన, మొండితనం, మాట వినకపోవడం వంటి విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లల పై క్రమంగా శ్రద్ధ వహించాలని వారి రోజువారి కార్యక్రమాలు స్నేహితుల విషయాలపై, ఆన్లైన్ ఫోన్ వాడకం గమనించాలని చిన్నారులను అపరిచితులతో మాట్లాడనీయకుండా, వారు ఇచ్చే గిఫ్ట్ లు ఆహారం స్వీకరించవద్దని అవగాహన కల్పించాలి. పిల్లలు అకస్మాత్తుగా డబ్బులు అడిగినా ప్రవర్తన మార్పులు గమనించిన తల్లిదండ్రులు జాగ్రత్త వహించి అవసరమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆడపిల్లలను మహిళలను ఎవరైనా వేధిస్తే నారాయణపేట షీ టీం పోలీసులు సెల్ నెంబర్ 8712670398 కి లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్కుర్తి గ్రామ మహిళలు, షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నప్ప, జ్యోతి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి



**కృష్ణ / మాగనూర్ మేజర్ న్యూస్ :** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ – ఉన్ – నబీ పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కృష్ణ ఎస్సై ఆధ్వర్యంలో ఏఎస్ఐ సురేందర్,మాగనూర్ ఎస్సై అశోక్ బాబు తెలిపారు. శనివారం ఉమ్మడి మండలాలో మత పెద్దలు, గణేష్ కమిటీ నిర్వాహకులతో పాటు ప్రజాప్రతినిధులు , మండల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు త్వరలో రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు,మిలాద్ – ఉన్ – నబీ పండుగల సందర్భంగా ఊరేగింపులు , ర్యాలీలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. అధిక శబ్దం చేసే డీజే సౌండ్ సిస్టమ్ పరికరాలకు అనుమతి లేదని, ర్యాలీలు ఊరేగింపులు నిర్మిత సమయాల్లో మాత్రమే నిర్వహించాలన్నారు. మతపరమైన ప్రదేశాల వద్ద సహనం ,పరస్పర గౌరవం నియంత్రణతో ప్రవర్తించాలని, ఎవరి మత భావాలను దెబ్బతీసే చర్యలు అనుమతించబోమని చట్టాలు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో అపార్థాలు కలిగించే పోస్టులు పెట్టరాదని ప్రజలందరూ చట్టాలు నియామలను పాటించి ఉత్సవాలను ఆహ్లాదకర వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల తహశీల్దార్ శ్రీనివాస్, తహశీల్దార్ సురేష్, ఇంచార్జీ ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసులు , ఆర్ఐ బాల్ రాజ్, విద్యుత్ అధికారులు, మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ఆగ్రనైజర్లు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూషన్ పెన్షన్స్ స్కీమ్ సిపియస్ రద్దు చేయాలి..



**మక్తల్ మేజర్ న్యూస్ :** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లోని శనివారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మక్తల్ మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కొనసాగుతున్న సిపిఎస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా 2014 న తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 28 తీసుకొచ్చి అదేవిధానాన్ని అమలుపరుస్తుంది. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సిపిఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి 20 నెలలైనా కూడా కాలయాపన చేస్తుండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా నష్టం జరుగుతుందని, ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని, కావున వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగార్జున, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, మండల సమన్వయకర్తలు వెంకట రాములు, నర్సింలు మండల సహాయ కార్యదర్శులు రాజాంజనేయులు,రాము గౌడ్, తపస్ సభ్యులు ఆంజనేయులు, రాజగోపాల్, లక్ష్మణ్ వెంకటయ్య, శ్రీనివాసులు, గోపాల్ ,రాము,నరసింహ, క్లస్టర్ ఇంచార్జ్ జగదీష్, రామాంజనేయులు, అనిల్ రెడ్డి ,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న పాలకులు

**- కార్మిక చైతన్యంతోనే హక్కులకు రక్షణ**

**- సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య**





**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల ప్రకారం విద్య,ఉద్యోగ, ఉపాధి, పెన్షన్, ప్రజలకు రక్షణ భద్రత కల్పించే అతి గొప్ప భారత రాజ్యాంగానికి కేంద్ర ప్రభుత్వ పాలకులు తూట్లు పొడుస్తున్నారని సౌత్ సెంట్రల్ జోన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి. తిరుపతయ్య ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు సవరణ చేస్తూ కార్మిక హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఐసిఈయు (ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్) 59వ వార్షికోత్సవ సర్వ సభ్య సమావేశం సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్నగర్ బ్రాంచ్‌లో ఏర్పాటుచేసిన రాజ్యాంగ పరి రక్షణ – కార్మిక సంఘాల పాత్ర అంశంపై జరిగిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాలకుల విధానాల వల్ల రాజ్యాంగానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని ఉద్యోగులు, కార్మికులు గ్రహించాలన్నారు. కార్మిక వర్గ చైతన్యం తోనే కార్మిక హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. ఉద్యోగులు కార్మికులకు తీవ్రనష్టం చేసే దుర్మార్గ చట్టాలను ప్రతిఘటించాలన్నారు. భారతదేశానికి నష్టం చేసే అమెరికా ట్రంప్ వ్యాఖ్యాలపై ప్రధాని స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలపై పనిచేస్తున్న వారిని,దోపిడీని అంతం చేయాలనీ కోరుతున్న, కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య వాదులపై కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరిని ప్రజలంతా ఖండించాలన్నారు. స్వాతంత్ర ఉద్యమ నేపథ్యం, ప్రజాస్వామ్య హక్కుల ప్రాధాన్యత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ భారత ఆర్థిక వ్యవస్థను నష్ట పరుస్తున్న ప్రధాని విధానాలను ఉద్యోగులు, ప్రజలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ఐసీఈయు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎల్.మద్దిలేటి మాట్లాడుతూ ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధనాలు, కార్మిక, ప్రజాఉద్యోగ సమస్యలు, దేశానికి కలిగే నష్టాలను ఏఐఐఈఏ నిరంతరం విశ్లేషి స్తూ అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతుందని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పీ.సతీష్ తెలిపారు. సదస్సులో పాల్గొని విజయ వంతం చేసిన ఉద్యోగులకు ఐసిఈ యు కార్యదర్శి ఎల్. మద్దిలేటి ధన్యవాదాలు తెలిపారు. ఐసీఈయు ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు, తెలంగాణ సాహితీ, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, ప్రజాసంఘాల నాయకులు కే.గోపాల్, వల్లభాపురం జనార్ధన, ఖాజా మైనుద్దీన్, కే రాందాస్, రామ్మోహన్, కృష్ణయ్య,ఐసీఈయూ సంయుక్త కార్యదర్శి, బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు, రవీందర్ సాయిబాబా కరుణాకర్ గౌడ్, మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల, కల్వకుర్తి,జడ్చర్ల, వికారాబాద్ బ్రాంచిల ఐసీఈయు నాయకులు, ఎల్ ఐ సీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వవిజ్ఞానానికి సంస్కృత భాషయే మూలం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శనివారం ఎన్టీఆర్ డిగ్రీ మహిళా కళాశాల( స్వయం ప్రతిపత్తి )లో విశ్వసంస్కృత దినోత్సవ కార్యక్రమాన్ని సంస్కృత విభాగం ఆధ్వర్యంలో విశ్వసంస్కృత భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,సంస్కృత భాష విశ్వ మానవాళికి వైజ్ఞానిక సంపదను అందించిందని , ప్రస్తుతం కంప్యూటర్ భాషకు అనువైన భాష సంస్కృత భాష అని, సకల శాస్త్రాలు ఆయుర్వేదము, ధనుర్వేదం, వృక్ష ,జంతు, భౌతిక, రసాయన, వైద్యశాస్త్రము, వైజ్ఞానిక శాస్త్రం సకల శాస్త్రాలు సంస్కృతంలోని నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ఆధునిక మానవునికి దిశా నిర్దేశం చేసేది సంస్కృత భాష అని తెలిపారు. సంస్కృతంలోని మూల గ్రంథాలన్నీ దేవనగరి లిపిలోని ఉన్నాయని, వాటిని చదివి జ్ఞానాన్ని సంపాదించాలని తెలిపారు .వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పద్మానురాధ, మాట్లాడుతూ ,సంస్కృత వ్యాకరణ గ్రంథకర్త పానిని మహర్షి వ్యాకరణ సూత్రాన్ని రచించి మానవాళికి అక్షర జ్ఞానాన్ని అందించారాని తెలిపారు .తెలుగు భాష విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ,జనని సంస్కృతంబు భాషలకున్అని సంస్కృతము భారతీయ సనాతన జీవన విధానం అని, నాసా సైంటిస్టులు కూడా సంస్కృతం నేర్చుకుని వైజ్ఞానిక శాస్త్ర పరంపరను తెలుసుకొని పరిశోధన చేస్తున్నారని, ప్రాచీన విజ్ఞాన భాండాగారానికి తాళం చెవి అని అన్నారు.ప్రతి ఒక్కరూ సంస్కృత సాహిత్యాన్ని తెలుసుకోవాలని, విశ్వసాహిత్యములో సంపుతము విశిష్టమైనదని కావున ప్రతి విద్యార్థులు విద్యార్థులు అధ్యయం చేయాలని కోరారు. సంస్కృత విభాగాధిపతి వాసంతి మాట్లాడుతూ సంస్కృతము జనభాషగా, వ్యవహార భాషగా కావాలని ప్రపంచ మానవాళికి అద్భుత సందేశాన్ని, ఆనందాన్ని, కలిగించేది సంస్కృత భాష అని తెలిపారు. సంస్కృత అధ్యాపకులు బి వెంకటరెడ్డి మాట్లాడుతూ సంస్కృతము నిత్య భాష వ్యవహారంగా చేయడానికి నిరంతరము భారతీయులు ప్రతిజ్ఞ చేయాలని దానిలోని మాధుర్యాన్ని గ్రహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ ,వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, సంస్కృత విభాగ అధిపతి వాసంతి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీనరసింహారావు ,సంస్కృత అధ్యాపకుల బి. వెంకటరెడ్డి , తెలుగు , హిందీ, ఇంగ్లీష్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతి క కార్యక్రమాలను శ్లోకాలని ,పద్యాలని, గీతాలని ఆలపిస్తూ, శతాధిక విద్యార్థులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానం సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**-పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంబాబు, భూపతి సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి.**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఆగస్టు 23వ తేదీ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట చీకటి రోజు అని పీఆర్టీయూ తెలంగాణ నాయకులు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ,2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆగస్టు 23వ తేదీన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని ఆమోదిస్తూ జీవో నెంబర్ 28 విడుదల చేయడం జరిగిందని, దీనివల్ల 30 నుండి 35 సంవత్సరాలు ఉద్యోగ విధి నిర్వహణ చేసినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ తర్వాత ఎటువంటి కనీస పెన్షన్ భద్రత లేకపోవడం వల్ల వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలతో కనీసం వైద్య చికిత్సకు కూడా సరిపోనటువంటి అంధకారంలో వారి భవిష్యత్తు ఆందోళనకరంగా ఉందని అన్నారు.వెంటనే ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అందరు ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సువర్ణ రాజు కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, రామచంద్ర రాథోడ్, సోమ్ నాథ్, శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, మల్లికార్జున్, రామకృష్ణ, నాగరాజు, మనోహర్, నర్సింగమ్మ, అరుంధతి, రేణుక, మహిపాల్ రెడ్డి, పర్వతాలు, వాసుదేవుడు, ఆంజనేయులు, తుల్జారాం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో పూజలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**- బాపన్ పల్లి శివాలయంలో అన్నదానం**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాస శాశ్వత రుద్రాభిషేకం– స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఉత్సవాలకు హాజరయ్యారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, వై.సంతోష్, నర్సింహ, విజయ్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు. బాపన్ పల్లి శివాలయంలో బాపన్ పల్లి గ్రామంలోని భీమశంకర దేవాలయ ప్రాంగణంలో జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు, గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.

## ఊట్కూర్‌లో శాంతి సమావేశం

### వినాయక చవితి, మిలాద్‌ఉన్-నబి భద్రతా ఏర్పాట్లపై చర్చ



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచనల మేరకు ఊట్కూర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం శాంతి సమావేశం జరిగింది. ఎస్సై వి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ చింత రవి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఇరిగేషన్, విద్యుత్ శాఖ ఏఇలు పాల్గొన్నారు. ఎస్సై వి.రమేష్ మాట్లాడుతూ రాబోయే పండుగలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవంతో జరగాలని కోరారు. ర్యాలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన పోలీస్ బందోబస్తు చేస్తామని తెలిపారు. డీజే సౌండ్ సిస్టమ్స్, అధిక శబ్ద పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. యువకులు సంయమనం పాటించాలని, పెద్దలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ పండుగల సందర్భంగా శుభ్రత, విద్యుత్, తాగునీరు, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని చెప్పారు. సాధ్యమైన సమస్యలను స్థానికంగా పరిష్కరిస్తామని, పరిధికి మించిన అంశాలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అరవింద్, బిజెవైఎం అధ్యక్షుడు ఎం.భరత్ కుమార్, ఎం.భరత్ (అడ్వకేట్), కొక్కు లింగం, మహేష్ రెడ్డి, జి.లక్ష్మారెడ్డి, బాలాంజనేయులు, నాసిర్ ఖాన్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రోడ్ల మరమ్మతులు, డ్రైనేజ్, విద్యుత్ అంతరాయం వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అధికారులు గణేష్ విగ్రహాల ఊరేగింపుకు సంబంధించిన రూట్‌ను పరిశీలించారు.

## సిపిఎస్ విధానం రద్దుకై ఆగస్టు 23 చీకటి రోజుగా

### తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన గళం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** టీపీయస్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు స్థానిక మండల కేంద్రంలోని ఎం ఆర్ ఓ తిరుపతయ్య కు సీపీఎస్ అంతం కోరుతూ మండల టీపీయస్ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తూ 2014 ఆగస్టు 23న జీవో 28 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పాలిట గొడ్డలి పెట్టు లాంటి సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగిందని ఈ రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చీకటి రోజుగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలను ధరించి పాఠశాల స్థాయిలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పాలకులు ఎన్నికల సమయంలో వంద రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గుంపుబాలరాజు ,జిల్లా బాధ్యులు శ్రీనివాసరెడ్డి, కనకప్ప, మండల ప్రధాన కార్యదర్శి అంబరీష్, మండల ఉపాధ్యక్షులు శంకర్,జానకిరాములు పాల్గొన్నారు.

# ఘనంగా రామ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు..



**కోస్గి మేజర్ న్యూస్:** ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చటి పంట పొలాలలో కన్విందు చేస్తూ కొండపై వెలసిన రామ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా స్వామి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటారు. ముంగిమల్ల గ్రామ సమీపంలో ని కొండ పై వెలసిన రామ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు కోసి పట్టణంతోపాటు శివారు గ్రామాలు ముశ్రీఫా, చంద్రవంచ, ముక్తిపాడ్, బొల్వాన్ పల్లి,నాచారం,కొత్తపల్లి,లోదిపూర్ తదితర ప్రజలు తండోపతండాలుగా జాతర ఉత్సవాలకు హాజరై రామ లింగేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఆలయ పూజారులు పూజా కార్యక్రమాలతో జాతర ఉత్సవాలను ప్రారంభిస్తారు. జాతర ఉత్సవాల సందర్భంగా యువజన సంఘాల సభ్యులు జాతరలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతరలో పిల్లలు పెద్దలు మిఠాయిలు, బొమ్మలను కనుగోలు చేస్తూ పెద్ద ఎత్తున ప్రజలు జాతర ఉత్సవాలకు హాజరవుతారు.సమీపంలోని ముంగిమల్ల వాగు దగ్గర జలపాతం సందర్శించారు.

## ఉమ్మడి మండలంలో పలు సమస్యలపై మంత్రిని కలిసిన రాజేంద్రప్రసాద్.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** రాజేంద్రప్రసాద్ యాదవ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రం నుండి కొల్లాపూర్ ప్రాంతానికి, కొల్లాపూర్ కేంద్రం నుండి హైదరాబాద్ మరియు కర్నూల్ ప్రాంతాలకు శ్రీరంగాపూర్ మండల కేంద్రం గుండా బస్సు సౌకర్యం లను ఏర్పాటు చేసి, నిరంతరంగా గా కొనసాగించాలి అని కోరడం జరిగింది.పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆర్టివో కార్యాలయం ఉంది కానీ వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్ పని చేస్తుంది కావునా పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని కోరడం జరిగింది.రాజేంద్రప్రసాద్ యాదవ్ పశు సంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పూర్తి స్థాయిలో పశు వైద్య కళాశాల నిర్మాణం కొరకై స్థలం ఉన్నందున నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది.శ్రీరంగాపూర్ మండలంలో భీమా ఎత్తిపోతుల పథకం కు సంబంధించి రిజర్వయర్ ఆధారంగా చేసుకొని అక్కడ పెద్ద ఎత్తున మత్స్య కారులు ఉన్నందున చేపల మార్కెట్ నిర్వహణ కొరకు మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ తో పాటు, చేపల మార్కెట్ ను నిర్మించడం కొరకు 50 లక్షలు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది. దేవాదాయ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ ని కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ రంగనాయకస్వామి దేవస్థానం ను సందర్శించి, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరడం జరిగింది. వారు దేవాలయం దర్శనానికి వస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రులు మరియు ఉన్నత అధికారులు పై సమస్యల పైన సానుకూలంగా స్పందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, ఆనంద్ సాగర్, కురుమయ్య, అయ్యవారిపల్లి కురుమూర్తి, ఆనంద్ ఇమ్రాన్, దీసేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రతిష్టను పెంపొందించేలా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

### - సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**జోగులాంబ గద్వాల మేజర్ న్యూస్ :** శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లను పురస్కరించుకుని సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక రోడ్ల మరమ్మతు పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కృష్ణా నది (బీచుపల్లి), జమ్మి చెడు, నది అగ్రహారం, జూరాల పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జనం రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. సోమవారం రోజు అధికారులందరూ క్షేత్రస్థాయిలో సందర్శించుకుని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ముదిరించిన పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలను వినియోగించాలి అనే పోస్టర్ను కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసి చెరువుల కొండలు నిండుగా ఉన్నాయని, నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపులా చెట్లకు తొలగించాలని అన్నారు. నిమజ్జనం స్థలాల వద్ద బ్యారికేడ్ లతో పాటు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్ - నబీ పండుగలు ఒకేసారి వస్తున్నందున ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఏఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి మొగులయ్య, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, విద్యుత్ శాఖ అధికారి తిరుపతిరావు, తహసిల్దార్లు ఆర్ అండ్ బి, ఫైర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హత్యకేసు కేసును ఛేదించిన పానుగల్ పోలీసులు : వనపర్తి డిఎస్పివెంకటేశ్వరరావు

### - తన భార్య విడిచి పెట్టడానికి కిష్టయ్య కారణమని హత్య..

### - నిందితుడి అరెస్ట్ చేసిన పోలీసులు...




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించిన వనపర్తి డిఎస్పీ, ఎనుముల శివయ్య తండ్రి ఎనుముల కిష్టయ్య తన తండ్రి ఇంట్లో మరణించాడని పానగల్ పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పానుగల్ ఎస్సై కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరణించిన వ్యక్తి ఎనుముల కిష్టయ్య ఏ కుంటి కిష్టయ్య %ూ/శీ% గున్నయ్య, వృత్తి: గొర్రెల గొర్రెల వ్యాపారం, వ్యాపార %తీ/శీ% పానగల్ గ్రామం %�  % మండలం. అదే గ్రామానికి చెందిన వసంతపురం రాములు %ూ/శీ% లేట్ ఎర్రన్న, వయసు 38 సంవత్సరాలు, టైల్స్ మేస్త్రి, తన వ్యక్తిగత కక్ష్య కారణంగా ఎనుముల కిష్టయ్య ఏ కుంటి కిష్టయ్య %ూ/శీ% గున్నయ్య, వృత్తి: గొర్రెల వ్యాపారం, పానగల్ గ్రామానికి చెందిన వ్యక్తిని పథకం ప్రకారం హత్య చేసిన ఘటనను పోలీసులు ఛేధించారు. నేరం చేసిన విధానం: రాములు తన భార్య విడిచి వెళ్లడానికి కిష్టయ్య కారణమని అనుమానంతో, మరియు డబ్బులు దొంగలించి బైక్ కొనాలనె ఉద్దేశంతో కిష్టయ్యను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. అతని పథకం ప్రకారం తేది 20-08-2025 న రాత్రి కిష్టయ్య ఇంటిలో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో రాములు అతని తలపై పప్పుగుత్తి (వుడెన్ పిస్తలే) తో బలంగా కొట్టి, అనంతరం గొంతు పట్టుకొని ఊపిరాడనివ్వకుండా చేసి హత్య చేశాడు. అనంతరం అతని జేబులో ఉన్న రూ.40,000 నగదును దోచుకొని, నేరంలో వాడిన పప్పుగుత్తిని కాడను ఎవరు గుర్తించకుండా మురికి కాలువలో పారవేశాడు. నిందితుడు హత్య అనంతరం వనపర్తి పట్టణంలో తిరుగుతూ రూ.6,000 ఖర్చు చేసి, మిగిలిన రూ.33,000 ను తన ఇంటిలో దాచి పెట్టాడు. శనివారం రోజు (23.08.2025) ఉదయం గ్రామంలో తిరుగుతూ ఉన్న సమయంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో, నిందితుడు తన నేరాన్ని పంచుల సమక్షంలో ఒప్పుకొని, మిగిలిన నగదు, రక్తపు మరకలు ఉన్న బట్టలు మరియు నేరానికి ఉపయోగించిన పప్పుగుత్తి కాడను చూపించడానికి అంగీకరించాడు.ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, పానగల్ ఎస్సై, శ్రీనివాసులు, మరియు పోలీసు కానిస్టేబుళ్ల లను వనపర్తి డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేస్తామని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వనపర్తి సిఐ కృష్ణయ్య పానగల్ ఎస్సై శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దుందుభి వాగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 100 కోట్లు మంజూరు

### - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని మనవారిపల్లి వద్ద భారీ వర్షాలకు చుట్టుపక్కల గ్రామా లకు రాకపోకల బంద్ కావడంతో గత నాలుగు రోజుల క్రితం ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మన్నేవారిపల్లి వాగును పరిశీలించిన అనంతరం దుందుభి వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి 100 కోట్లు మంజూరు చేయించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 50 కోట్లు రోడ్డు పనులకు అదనంగా మరో 50 కోట్లు బ్రిడ్జి నిర్మాణం కోసం మంజూరైనట్లు ఆర్ అండ్ బి, డి ఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ ను శనివారం జిల్లా మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్ విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్ ఎంఏ మసూద్ లతో కలిసి రెసిడెన్టీయల్ స్కూల్ ను తనకి చేశారు. కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాల సామాగ్రిని స్టాక్ రిజిస్టర్ను ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ డార్మెటరీ, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించారు. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహా రాన్ని భుజించారు. ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ వార్డెన్‌లకు విజలెన్స్ అధికారులు సలహా ఇవ్వడం జరిగింది. విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, ఎంఏ మసూద్‌తో తనిఖి నిర్వహించారు.

## మనీగిళ్ళలో ప్రశ్నార్థకంగా పారిశుద్ధ్యం..!

### - మురికి గుంటను తలపిస్తున్న ప్రధాన రోడ్డు

### - ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల అసహనం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో పారిశుధ్యం ప్రశ్నార్ధకంగా మారింది.. గత వారం రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలు నిండిపోవడంతో పాటు వనపర్తి నుండి పెద్దమందడి కి వెళ్లే ప్రధాన రోడ్డుపై పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలిచిపోవడంతో రోడ్డు మురికిగుంటను తలపిస్తుంది.. వర్షాలు పడిన దాదాపు పది రోజులు రోడ్డుపై మురుగునీరు అలాగే ఉన్నప్పటికీ వర్షాలు పూర్తిగా నిలిచిపోయి మూడు రోజులు కావస్తున్న వర్షం నీటిని తొలగించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.. గతంలో బీటీ రోడ్డుకు ప్యాచ్ వర్కులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ప్రతిరోజు ప్రధాన రోడ్డు వెంట వాహనాలు వెళ్తున్నప్పటికీ రోడ్డును బాగు చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య రోజుల తరబడి పెండింగ్లోనే ఉంది. జిల్లా కలెక్టర్ డిపిఓ స్పందించి గ్రామంలో రోడ్డుకు మరమత్తు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎరువుల విక్రయాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** నాగం ˉకర్నూల్ జిల్లా రైతులు రసాయన ఎరువులను అధికంగా వాడితే పంట దిగుబడులు తగ్గుతాయని, నేల దెబ్బతింటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సూచనల ప్రకారం పంటలకు అవసరమైన మేరకే ఎరువులను మోతాదులో వాడాలని ఆయన రైతులకు సూచించారు. ఉప్పునుంతల ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు అందజేస్తున్న ఎరువుల విక్రయాలు, రిజిస్టర్లలో నమోదైన వివరాలు, యూరియా పంపిణీ విధానాన్ని సమీక్షించారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతు ఎన్ని బస్తాల యూరియా కొనుగోలు చేశారన్న వివరాలు సరిగా నమోదు చేశారా లేదా అని పరిశీలించారు. గోదాంలోని యూరియా స్టాక్‌ను కూడా స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధికంగా ఎరువులు వాడితే పంట నాణ్యత తగ్గి, నేల పాడవుతుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటించి, పంట అవసరాలకు తగ్గట్టుగానే ఎరువులను వాడాలని సూచించారు. యూరియా పంపి ణీలో ఎటువంటి లోపాలు సహించ బోమని, కొరత సృష్టించే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నందున ఎవరు అధైర్యప డాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులను ఎక్కువసేపు వేచి ఉండనివ్వకుండా, యూరియా విక్రయాలు వేగంగా జరగాలని అధికారులను ఆదేశించారు.రైతులు తమ పొలాలకు అవసరమైన మేరకే యూరియాను కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

---

# యూరియా సరఫరాపై మాజీ మంత్రి డ్రామాను ప్రజలు నమ్మరు

### - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** యూరియాపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన డ్రామాను ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు యూరియాను సకాలంలో అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, ఈ విషయంలో గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్‌కు తెలియదా అని ప్రశ్నించారు. దేశంలో యూరియాకు సంబంధించిన ఉత్పత్తి ఫ్యాక్టరీలు కేంద్రప్రభుత్వం ఆధీనంలో ఉంటాయన్నారు. రిక్షా కార్మికుడు కళ్లు తిరిగి ఫిట్స్ వచ్చి కిందపడిపోతే దానిని మాజీ మంత్రి రాజకీయం చేయడం తగదన్నారు. రిక్షా కార్మికుడిని రైతుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మాజీ మంత్రి అవినీతి పుట్టను, ఆయన చేసిన మోసాలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీలో రంగ ప్రవేశం చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయడంతో అక్కడి వారు అతడు పార్టీలోకి వస్తే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతామని చెప్పడంతో ఆపడం జరిగిందన్నారు. బీఆర్ఎస్‌లో మాజీ మంత్రిని నమ్ముకొని ఎవరు ఉండకూడదని, వాస్తవా లను తెలుసుకొని బయటకు రావాలని కోరారు. అందరం కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి విషయంలో పారదర్శకంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యూరియా సరఫరాపై మాజీ మంత్రి చేసిన డ్రామాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాసిన రోజులు మరిచిపోయావా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మట్టు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## క్లీనర్లు లేని ప్రవేట్ పాఠశాల బస్సుల తనిఖీ



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఇటీవల జరుగుతున్న పాఠశాల విద్యార్థుల బస్సు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ వడ్డేపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు రామకృష్ణ బీజేపీ పార్టీ నేతలు అందరూ కలిసి మున్సిపాలిటీ పరిధిలోని ప్రవేట్ పాఠశాల బస్సులను రోడ్డుపై ఆపి క్లీనర్లు ఉన్నారా లేరా అని తనిఖీలు చేశారు కొన్ని పాఠశాల వాహనాలకు ఉన్నారు కొన్నింటికి లేరు. లేని వాహనాలకు క్లీనర్ ఎక్కడ అని అడిగితే ప్రవైట్ పాఠశాల యాజమాన్యాలు వచ్చి అతి త్వరలో సిబ్బందిని నియమిస్తామన్నారు బస్సుల్లో సీట్ కేపాసిటి పరిమితి మించి ఎక్కిస్తున్నారు దీనికి సంబంధించిన ఆర్ టి ఓ ట్రాఫిక్ పోలీసులు ఎమ్ ఈ ఓ తరుచూ తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. ప్రైవేటు పాఠశాలల బస్సుల పూర్తి నివేదికను త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకుపోతమని బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు, సంజన్న మోహన్ యాదవ్ శేఖర్ ఆచారి మద్దూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757